# ఈరోజు తెలంగాణ

ప్రజల ఆయుధం..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 126 గురువారం 29-5-2025




## విలేకరులు కావలెను

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669


## కరోనాతో వణికిపోతున్న అమెరికా.. వేలల్లో కేసులు



కాలిఫోర్నియా %-% అగ్రరాజ్యం అమెరికా లో కరోనా మహమ్మారి మరోసారి పంజా విసిరింది. కొవిడ్-1 వేగంగా వ్యాపిస్తూ ఆందోళన కలిగిస్తుండగా, వందల సంఖ్యలో మరణాలు నమోదవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ముఖ్యంగా కొత్తగా వెలుగులోకి వచ్చిన ఎన్బీ.1.8.1 వేరియంట్ ఈ ఉద్ధృతికి ప్రధాన కారణమని నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు, భారతదేశంలో కూడా కొవిడ్ కేసులు పెరుగుతున్నప్పటికీ, వ్యాధి తీవ్రత తక్కువగా ఉండటం కొంత ఊరటనిచ్చే అంశం. గత నెల రోజులుగా అమెరికాలో ప్రతి రోజు వందకు పైగా కోవిడ్ కేసులు నమోదవుతున్నాయి. ఇక వారానికి సగటున 350 వరకు కొవిడ్ మరణాలు నమోదవుతున్నాయని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ మరణాల

## యుద్ధం ఆపడానికి ఉక్రెయిన్ కు కండిషన్లు పెట్టిన పుతిన్



గత మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెరదించే దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ భీకర పోరును ఆపేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజాగా అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే, ఇందుకు ఆయన పలు కఠినమైన షరతులు విధించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. ఉక్రెయిన్ ఎట్టిపరిస్థితుల్లోనూ నాటో కూటమిలో చేరకూడదన్నది పుతిన్ ప్రధాన డిమాండ్‌గా ఉంది. నాటో విస్తరణను తక్షణమే నిలిపివేయాలని, ఈ మేరకు లిఖితపూర్వక హామీ ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. ఉక్రెయిన్‌తో పాటు జార్జియా, మోల్డోవా వంటి మాజీ సోవియట్ దేశాలకు నాటో సభ్యత్వం ఇవ్వకూడదని కూడా స్పష్టం చేసినట్లు సమాచారం. వీటితో పాటు, ఉక్రెయిన్ తటస్థంగా వ్యవహరించాలని, రష్యాపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని, స్తంభింపజేసిన రష్యన్ ఆస్తుల సమస్యను పరిష్కరించాలని, ఉక్రెయిన్‌లోని రష్యన్ మాట్లాడే ప్రజలకు రక్షణ కల్పించాలని పుతిన్ షరతులు విధించినట్లు రాయిటర్స్ తెలిపింది.

మిగతా 2లో

# కులంతో కాదు.. విద్యతోనే గుర్తింపు


- మాజీ సీఎం ఇంట్లోవాళ్లకే ఉద్యోగాలు ఇచ్చుకున్నారు: సీఎం రేవంత్ ఫైర్
- అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే రిజర్వేషన్లు అన్న రేవంత్ రెడ్డి
- ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా మార్చింది కాంగ్రెస్సేనని వ్యాఖ్య
- చదువుతోనే ఉన్నత శిఖరాలు సాధ్యమన్న రేవంత్ రెడ్డి
- గత ప్రభుత్వం పేదలకు ఉద్యోగాలు ఇవ్వలేదని సీఎం విమర్శ



హైదరాబాద్:
ఒక విద్యార్థి చదువు, ఆరోగ్యం బాగుండాలంటే పరిసరాలు, మౌలిక వసతులు కూడా బాగుండాలని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బంజారాహిల్స్ లోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో గురుకులాల విద్యార్థులకు బహుమతులను ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు.. తాను చదివింది అంతా ప్రభుత్వ స్కూల్ లోనే అని, అయితే నేడు ప్రైవేట్ స్కూల్ లో ఎక్కువ మంది చదువుతున్నారని వివరించారు.. దీనిపై అందరూ విశ్లేషించుకోవాలని కోరారు. ..ఇక ఖాసిం మా ఊరు అతను..చదివింది ప్రభుత్వ బడిలోనే, అప్పుడు ఆయన ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ అయ్యాడని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మక కలిగించాలని సూచించారు.

ఒదేశ భవిష్యత్ తరగతి గదుల్లో ఉందన్నారు.. అందరూ జీవితంలో రాణించేలా చదువుకోండి.. పిలిస్తే పలికేలా నేను ఉంటా.. పని చేస్తా.. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. అలాగే, ప్రజా ప్రభుత్వంలో దళిత బిడ్డలకు పట్టంకట్టామన్నారు. కులం వల్ల ఎవరికీ సమాజంలో గుర్తింపు రాలేని రేవంత్ రెడ్డి వెల్లడించారు.సీఎం అంటే గాలి నుంచి ఉడి పడలేదు అన్నారు. మీ మద్యలో ఉంట .. మీతోనే ఉంటానని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఆశీర్వదించండం వల్లే తాను ముఖ్యమంత్రి అయ్యానని అన్నారు%ొ% అందుకే వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.. విద్యార్థి దశలో మొదటి 25 ఏళ్ల కష్టపడితే.. మరో 75 ఏళ్లు సంతోషంగా ఉండొచ్చు అన్నారు. అట్రాక్షన్ లో పడి లైఫ్ డివిఏట్ కాకండి అని విద్యార్థులకు సూచించారు. అలాగే, మీ తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి తేకండి అని కోరారు.ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీల పిల్లలకు చదువులు వద్దు.. కులవృత్తులు మాత్రమే చేసుకోవాలని గత పాలకులు భావించారన్నారు. దళితులు, బీసీలు.. గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ ఉండాలన్నట్టుగా మాజీ సీఎం కెసిఆర్ వ్యవహరించారని రేవంత్ పేర్కొన్నారు తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై ఆయన నీళ్లు చల్లారన్నారు. . మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదని ధ్వజమెత్తారు.తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారని

మిగతా 2లో



## విద్యార్థులే టాయిలెట్స్ కడగాలి అంట..

### కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి ఇది : ఎమ్మెల్సీ కవిత

**సత్యమేవ జయతే - హైదరాబాద్**
హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఉన్న పరిస్థితిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. స్వీపింగ్, శానిటేషన్ కోసం ఒక్కో గురుకుల పాఠశాలకు ప్రతి నెల బీఆర్ఎస్ ప్రభుత్వం రూ . 40,000 కేటాయిస్తే నలుగురు తాత్కాలిక ఉద్యోగులు పనిచేసేవారు అని కవిత గుర్తు చేశారు. వీరు టాయిలెట్లు, తరగతి గదులు శుభ్రం చేసేవారు. గత సంవత్సరం ఆగస్టు నెల నుండి ఈ పద్ధతి కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించినందున పిల్లలే టాయిలెట్లు, గదులు మాత్రమే కాకుండా పాఠశాల హాస్టల్ ఆవరణలోని బయటి పనులు అన్ని కూడా విద్యార్థులే రెగ్యులర్‌గా చేసుకోవాలని చెప్పారని కవిత పేర్కొన్నారు.కామారెడ్డి జిల్లా భిక్కనూరు గురుకుల పాఠశాలలోని వాచ్‌మెన్ వాటర్ ట్యాంక్ క్లీన్ చేస్తూ ప్రమాదవశాత్తు మరణించగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. రాష్ట్రంలోని 240 గురుకుల విద్యాసంస్థలలో అసిస్టెంట్ కేర్ టేకర్‌లను తొలగించి వారు చేసే వార్డెన్ పనులను పిల్లలతో చేయించాలని చెప్తున్నారు. ఇప్పటివరకు వార్డెన్లే అన్ని రకాల నిర్వహణలు చూసుకున్నా పిల్లలు కమిటీగా ఏర్పడి క్వాలిటీ చెక్ చేసుకునేవారు. కానీ ఇకపై పిల్లలే వంటశాల నిర్వహణ మరియు మెస్ పనులు కూడా

మిగతా 2లో



## తెలంగాణపై ఉరుముతున్న వరుణుడు..

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి, అల్పపీడన ద్రోణి ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు దుమ్ములేపుతున్నాయ్. పలు రాష్ట్రాలకు రెడ్‌అలర్ట్.. మెజారిటీ రాష్ట్రాల్లో ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. ఏపీ, తెలంగాణలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది.తెలంగాణలో నైరుతి రుతుపవనాలు పూర్తిగా విస్తరించాయి. ఈ రోజు, రేపు, ఎల్లుండి తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రాత్రి సమయంలో

మిగితా 2లో

## కాళేశ్వరం విచారణ.. కెసిఆర్‌తో మరోసారి హరీశ్ రావు భేటీ



2




2లో

## కాంగ్రెస్, బిజెపిలకు చెంపపెట్టు

- కాళేశ్వరంపై ఎన్‌డిఎస్ఎనివేదికను ఎల్ అండ్ టి తిరస్కరించడమే ఇందుకునిదర్శనం క్రూర
- రాజకీయ అజెండాతోనేహస్తినలో నివేదిక తయారీ
- కనీస పరీక్షలు చేయకుండా,శాస్త్రీయ డేటా లేకుండా నివేదిక ఇవ్వడం ఏమిటి?
- బిఆర్ఎస్‌ను బద్నాంచేయడానికే ఈ దుర్మార్గాలు
- బిఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కెటిఆర్

## అభివృద్ధికోసం కూటమి ప్రభుత్వం ఐక్యంగా ఉండాలి



అమరావతి: తనకు తెలుగు జాతే ముఖ్యమని, ఎన్ని జన్మలైనా ఇక్కడే పుడతానని ఎన్టిఆర్ ఆశయాలే టిడిపికి స్ఫూర్తి అని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ( %ఎష్ట్రఋఅనతీఋ ఝఎబ ఋఱఅబ%) తెలిపారు. లోకేష్ ప్రవేశ పెట్టిన 6 శాసనాలు సరికొత్త చరిత్రకు నాంది అని అన్నారు. భవిష్యత్ తరాల కోసమే తెలుగుదేశం కుటుంబం 6 శాసనాలు అమలవుతయని చెప్పారు. ఈ సందర్భంగా కడపలో మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..40 శాతం మంది యువతకు గత ఎన్నికల్లో సీట్లిచ్చామని, ఇది చరిత్ర అని 61 మంది యువత ఎమ్మెల్యేలు, ఎంపిలుగా గెలిచారని అన్నారు. కార్యకర్తలే అధినేత అనేది ఇక టిడిపి సిద్ధాంతమని, 45 రోజుల్లో కోటికి పైగా సభ్యత్వం నమోదు చేసిన పార్టీ టిడిపి అని తెలియజేశారు. 2047 కు తెలుగుజాతిని ప్రపంచంలోనే ప్రథమస్థానంలో ఉంచాలని

మిగితా 2లో

# కులంతో కాదు.. విద్యతోనే గుర్తింపు : రేవంత్ రెడ్డి

మండిపడ్డారుఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని గుర్తు చేశారు.. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉందన్నారు. . సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగాల భర్తీ త్వరగా జరగకుండా కొందరు కుట్రలు చేస్తున్నారని , అటువంటి వారిని ప్రజలు నిలదీయాలని పిలుపు ఇచ్చారు.. నోటికాడికి వచ్చిన ముద్ద లాక్కున్నట్టుగా కేసులు వేస్తున్నారని విమర్శించారు..గతంలో , కేసీఆర్ దళితులను అవమానించారని అంటూ .. కానీ, ఇప్పుడు మా గడ్డం ప్రసాద్ కుమార్ నీ మైక్ అడిగి మాట్లాడేలా చేసింది తామేనని సీఎం రేవంత్ చెప్పారు. అక్కడ తప్పించుకున్నా.. ఇక్కడ తప్పించుకోలేక పోయాడు కేసీఆర్ అని ఎద్దేవా చేశారు.
ఉద్యోగ నియామకాలపై కుట్రలు జరుగుతున్నాయని ఆరోపణ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగానే రాష్ట్రంలో రిజర్వేషన్లను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో జరిగిన గురుకుల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు.చదువుకు ఉన్న ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, "చాలామంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు, చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది" అని సీఎం అన్నారు. సమాజంలో నెలకొన్న రుగ్మతలు, అసమానతలను నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కోఠిలోని మహిళా కళాశాలకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి గౌరవించుకున్నామని గుర్తుచేశారు.కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఒక విద్యార్థి చదువు, ఆరోగ్యం బాగుండాలంటే, వారు చదువుకునే పరిసరాలు, మౌలిక సదుపాయాలు కూడా అంతే ముఖ్యమని సీఎం వ్యాఖ్యానించారు. గత పాలకుల వైఖరిని విమర్శిస్తూ, "ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు చదువులు వద్దని, వారు కులవృత్తులు మాత్రమే చేసుకోవాలని గత పాలకులు భావించారు. దళితులు, బీసీలు గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ ఉండాలన్నట్టుగా మాజీ సీఎం వ్యవహరించారు" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించిన యువత ఆశలపై గత ప్రభుత్వం నీళ్లు చల్లిందని ఆయన విమర్శించారు. "మాజీ ముఖ్యమంత్రి తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. అయినప్పటికీ, ఇంకా లక్షలాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయకుండా కొందరు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. "నోటికాడికి వచ్చిన ముద్ద లాక్కున్నట్టుగా కేసులు వేస్తున్నారు. ఆరు నెలలు కూడా విరామం లేకుండా వాళ్ల ఉద్యోగాలు భర్తీ చేసుకుంటున్నారు. విద్యార్థులకు మాత్రం సంవత్సరాల తరబడి ఉద్యోగాలు దక్కకుండా చేస్తున్నారు" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా అడ్డుకుంటున్న వారిని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్, బిజెపిలకు చెంపపెట్టు

హైదరాబాద్ : కాళేశ్వ రం ప్రాజెక్టు ముమ్మాటికి చీప్ క్వాలిటీది కాదని, తెలంగాణ కాంగ్రెస్, బిజెపి చేస్తు న్న రాజకీయాలే చీప్ అని బిఆర్ఎస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించా రు. కనీస పరీక్షలు చేయకుండా, ఎలాంటి శాస్త్రీయ డేటాను సేకరించకుండానే తయారు చేసిన ఎన్‌డిఎస్‌ఎ రిపోర్ట్‌ను ప్రపంచ ప్రఖ్యాత నిర్మా ణ సంస్థ ఎల్ అండ్ టి తిరస్కరించడమే ఇందుకు సాక్ష్యమని ఒక ప్రకటనలో పే ర్కొన్నారు. బిఆర్ఎస్‌ను బద్నాం చేయడానికే కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, ఓ అశాస్త్రీయ నివేదికను ఇచ్చిందన్న నిజం మరోసారి ప్ర పంచానికి తెలిసిందని వ్యాఖ్యానించారు. నాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్‌పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్ బిజెపి పార్టీలు..ఇటీవల బిఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోతికి కొబ్బరిచిప్ప దొరికినట్టు ఆ తప్పుల తడక నివేదికతో కాంగ్రెస్,బిజెపిలు ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రా జెక్ట్ కాళేశ్వరంపై అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.
మేడిగడ్డ బ్యారేజీపై ఎన్‌డిఎస్‌ఎ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బిఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమన్న సంగతి ఎల్ అండ్ టి తాజా నిర్ణయంతో మరోసారి ప్రజలకు తెలిసిందని అన్నారు. కేవలం ఓ నీచమైన ఊహ ఆధారంగా క్రూరమైన రాజకీయ ఎజెండాతో ఢిల్లీలోని కాంగ్రెస్,బిజెపి కేంద్ర కార్యాలయాల్లో ఆ రిపోర్ట్‌ను తయారుచేశారని ఆరోపించారు. ఎన్‌డిఎస్‌ఎ నివేదికను ఎన్‌డిఎ నివేదిక అని తాము పిలవడంలో ఎలాంటి తప్పు లేదని పేర్కొన్నా రు. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టుకుని ఎన్‌డిఎస్‌ఎ నివేదికనే తమకు ప్రా మాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రా ష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థత కు,చేతకానితనానికి, దివాలాకోరు విధా నాలకు నిదర్శనమని మండిపడ్డారు. కెసిఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ దుగ్ధతోనే ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సిఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి నిర్వాకంతో ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు క్షమాపణ చెప్పాలి
క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండా ఎన్‌డిఎస్‌ఎ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టి పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి చెంపపెట్టు అని కెటిఆర్ పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా శరవేగంగా పునరుద్ధరించిన సంగతి మరిచిపోయి, మేడిగడ్డ విషయంలో మాత్రం 18 నెలలుగా మొత్తం ప్రాజెక్టునే కోల్డ్ స్టోరేజీలోకి నెట్టడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణం వరకు నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా కట్టిన కాళేశ్వరంపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టి అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్‌డిఎఎస్‌ఎ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్‌డిఎస్‌ఎ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో.. దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలని సూచించారు. లేకుంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్-బిజెపి పార్టీలు చేస్తున్న కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. ఎవరు ఎన్ని కుట్ర సిద్ధాంతాలను సృష్టించినా.. వాస్తవం మాత్రం చెక్కు చెదరకుండా ఉంటుందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవనాడి అయితే కెసిఆర్ దార్శనికుడు అని కెటిఆర్ వ్యాఖ్యానించారు.
మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోపణలను ఎల్ అండ్ టీ ఖండించడం సంతోషమన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన ట్వీట్ లో పేర్కొన్నారు.బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా శరవేగంగా పునరుద్ధరించిన సంగతి మరిచిపోయి, మేడిగడ్డ విషయంలో మాత్రం 18 నెలలుగా మొత్తం ప్రాజెక్టునే కోల్డ్ స్టోరేజీలోకి నెట్టడం అత్యంత దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు.క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీవల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టుకుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం అని కేటీఆర్ పేర్కొన్నారు.%ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో.. దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితోపాటు కాంగ్రెస్ %-% బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అని కేటీఆర్ అన్నారు.

# తెలంగాణపై ఉరుముతున్న వరుణుడు..


తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో అక్కడక్కడ భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయన్నారు.బుధవారం రాత్రి సమయంలో తెలంగాణలోని నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షం కురుస్తుంది. గురువారం తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీం, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాలలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు వాతావరణ అధికారులు.

**తెలంగాణలోని 5 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..**

గురువారం తెలంగాణలోని నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురుస్తాయి. అలాగే మరో 15 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ. అటు గురువారంలో అన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వీచే అవకాశం ఉందంది.రాష్ట్రమంతా నైరుతి రుతుపవనాలు విస్తరించినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 26వ తేదీన మహబూబ్‌నగర్‌ను తాకిన నైరుతి ఆదిలాబాద్ వరకు చేరుకుని ప్రస్తుతం రాష్ట్రమంతా విస్తరించాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, ఈ మేరకు రాష్ట్రంలో రెండు రోజులు పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. గురువారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.రెండు రోజుల పాటు నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, ములుగు,పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# పొటాష్ మైనింగ్ వైపు భారత్ అడుగులు.. కిషన్ రెడ్డి కీలక ప్రకటన

క్లిష్టమైన, వ్యూహాత్మక ఖనిజ బ్లాకుల ఐదో విడత వేలం జనవరి 28న మొదలు కాగా.. తాజాగా అది విజయవంతంగా ముగిసిందని కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రకటించారు. వేలానికి ఉంచిన 15 బ్లాకులలో 10 బ్లాకుల వేలం విజయవంతంగా ముగిసింది. ఈ 10 బ్లాకులలో గ్రాఫైట్, ఫాస్ఫరైట్, ఫాస్ఫేట్ వంటి కీలక ఖనిజాలు ఉన్నాయి.ఖనిజ సంపదలో కీలకమైన మైలురాయిను విజయవంతంగా అధిగమించింది భారత ప్రభుత్వం. తొలిసారిగా పొటాష్ బ్లాక్ వేలం నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ ఖనిజాల అన్వేషణ విజయవంతంగా అడుగులు వేస్తోందని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. విదేశీ దిగుమతులపై ఆధారపడకుండా, స్వయం సమృద్ధిని సాధిస్తున్నామని మంత్రి తెలిపారు.కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్లిష్టమైన ఖనిజ బ్లాకుల ఐదో విడత వేలం విజయవంతంగా ముగిసింది. వేలానికి ఉంచిన 15 బ్లాకులలో 10 బ్లాకుల వేలం విజయవంతంగా జరిగింది. ఈ 10 బ్లాకులలో గ్రాఫైట్, ఫాస్ఫరైట్, ఫాస్ఫేట్, అరుదైన భూమి మూలకాలు వనాడియం వంటి కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాలు ఉన్నాయి. మొదటిసారిగా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా,



రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో విస్తరించి ఉన్న పొటాష్, హాలైట్ ఉన్నాయి. దీనితో, కేంద్ర ప్రభుత్వం వేలం వేసిన మొత్తం బ్లాకుల సంఖ్య 34కి చేరుకుంది.
భారత సర్కార్ తొలిసారిగా పొటాష్ బ్లాక్ వేలం నిర్వహించింది. ఇది దేశీయ పొటాష్ వనరులను వెలికితీయడంలో ఒక ప్రధాన ముందడుగుగా నిలుస్తుంది. దీంతో దేశంలో పొటాష్ మైనింగ్‌ను ఉత్ప్రేరకపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, వ్యవసాయ రంగానికి మద్దతును బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఈ మైలురాయి రాజస్థాన్ రాష్ట్రంలో కీలకమైన, వ్యూహాత్మక ఖనిజ బ్లాక్ యొక్క మొట్టమొదటి విజయవంతమైన వేలాన్ని కూడా సూచిస్తుంది.దేశంలో కీలకమైన ఖనిజాల అన్వేషణపై కూడా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. దేశంలో కీలక ఖనిజాలలో స్వయం సమృద్ధిని పెంపొందించడానికి ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా కీలక ఖనిజ బ్లాకులను క్రమం తప్పకుండా వేలం వేస్తోంది. ఇప్పటివరకు వేలానికి ఉంచిన 55 కీలక ఖనిజ బ్లాకులలో 5 విడతలుగా మొత్తం 34 బ్లాకులను విజయవంతంగా వేలం పూర్తి చేశారు.ముఖ్యమైన అంశం ఏమంటే, దేశంలో కీలకమైన ఖనిజ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి కోసం నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌ను ప్రారంభించింది. కీలక ఖనిజాలలో స్వయం సమృద్ధిని పెంపొందించడానికి వేలంపాటలలో పరిశ్రమ వాటాదారుల విలువైన భాగస్వామ్యం, ఇతర చొరవలను మంత్రిత్వ శాఖ గుర్తించింది. కాగా, ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ ఖనిజాల అన్వేషణ అంశంపై విజయవంతంగా అడుగులు వేస్తోందని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థులే టాయిలెట్స్ కడగాలి అంట..

## కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి ఇది : ఎమ్మెల్సీ కవిత

చేయవలసి వస్తుందన్నారు. ( శ్రమను గౌరవించడం) నేర్పడం వేరు, విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడం వేరు. అసలు మొత్తంగా శానిటేషన్ వర్కర్స్‌ను తొలగించి ఆ పనులు పిల్లలతో రెగ్యులర్‌గా చేయించడం నేరమని కవిత పేర్కొన్నారు. ఇక్కడ ఆడియోలో వర్షిని గారు చెప్పిన దాంట్లోనే సమాధానం ఉంది. బోర్డు తుడవడం టాయిలెట్ కడగడం ఒకటి కాదు. మేడం గారి పిల్లలు చదువుకునే చోట అందరూ వాడే టాయిలెట్లను వీరు క్లీన్ చేయగలరా. అది కూడా రెగ్యులర్‌గా. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో చదివే పిల్లలు ఏమైనా పోష్ బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చారా? వెళ్లి కూర్చోగానే టేబుల్ పైకి ఫుడ్ రాదు అనడం.. ఎందుకు ఇలాంటి పనులు చేయరు చేయాల్సిందే అని ఒక ఐఏఎస్ అనడం దుర్మార్గం. ఈ వివక్షల నుండి తప్పించడానికే కదా ఈ పిల్లలకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు చేయించి చదివించేది. ఇది డిగ్నిటీ ఆఫ్ లేబర్ నేర్పడం కాదు. కుల వివక్ష, శ్రమ దోపిడీ మాత్రమే అని కవిత అన్నారు.దీంతో పాటు 240 మంది అసిస్టెంట్ కేర్ టేకర్‌లను తొలగించడం కూడా. గతంలో లాగానే పిల్లలు క్వాలిటీ మాత్రమే తనిఖీ చేసుకునే ఏర్పాటు ఉండాలి. అంతే కానీ పిల్లలతో పూర్తిస్థాయి వార్డెన్, శానిటేషన్ వర్కర్స్ చేయించే పని చేయించడం కరెక్ట్ కాదు. నలుగురు శానిటేషన్ వర్కర్స్ ఒక వార్డెన్ మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకులాలలో కలిపి 1200 మంది ఉద్యోగులను తొలగించడం అన్యాయం. ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పడం మరోవైపు అత్యవసరమైన చోట వారిని తొలగించి ఆ పని భారం విద్యార్థుల మీద ఉంచడం తప్పు అని కవిత పేర్కొన్నారు.పోష్ పిల్లలు కాకపోయినా అందరూ పిల్లలు సమాజం దృష్టిలో, ప్రభుత్వం దృష్టిలో సమానమే అన్న సంకేతాలను పంపాల్సిన గురుకుల పాఠశాలలు వివక్ష కేంద్రాలుగా మారకూడదు. ఎస్సీ వర్గాల పిల్లలు ప్రధానంగా చదివే గురుకుల పాఠశాలలో ఈ నిర్ణయం మానవతావాదులు ముక్తకంఠంతో ఖండించవలసింది. కాంగ్రెస్ ప్రభుత్వ పేదల వ్యతిరేక ఆలోచన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను, తక్షణమే ఆ అధికారిని తప్పించాలి, నెలకు మెయింటెనెన్సు డబ్బులు పాఠశాలలకు ఇవ్వాలి. పిల్లలతో పనిచేయించటం ఆపివేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## కళేశ్వరం విచారణ.. కెసిఆర్‌తో మరోసారి హరీశ్ రావు భేటీ

%మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తో మరోసారి హరీశ్ రావు భేటీ అయ్యారు. బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో కెసిఆర్‌తో హరీశ్‌రావు సమావేశమయ్యారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో మూడోసారి హరీశ్‌రావు కెసిఆర్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కమిషన్ నోటీసులు, విచారణ సంబంధిత అంశాలపై ఇద్దరు చర్చించినట్లు తెలుస్తోంది. కాగా, కాళేశ్వరం కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరుకానున్నట్లు సమాచారం. జూన్ 5న పీసీ ఘోష్ కమిషన్ ముందు కెసిఆర్ విచారణను ఎదుర్కొనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే కెసిఆర్, హరీశ్ రావులు సమావేశమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.
కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ప్రస్తుతం విచారణ చేస్తోంది. ఈ క్రమంలో కెసిఆర్, హరీశ్ రావు, బిజెపి ఎంపి ఈటల రాజెందర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. జూన్ 5న కెసిఆర్, 6న హరీశ్‌రావు, 9న ఈటెల రాజేందర్ విచారణకు హాజరుకావాల్సిందిగా కమిషన్ నోటీసులు ఇచ్చింది.

## అభివృద్ధికోసం కూటమి ప్రభుత్వం ఐక్యంగా ఉండాలి

చెప్పారు. 40 ఏళ్లకు రోడ్ మ్యాప్ నకు రూపకల్పన చేసుకున్నామని అన్నారు.కోవర్టులను టిడిపిలోకి పంపితే మీ ఆటలు సాగవు అని "నేరస్తులు ఖబడ్దార్.. నా దగ్గర మీ ఆటలు సాగవు" అని హెచ్చరించారు. వలస పక్షులు వస్తాయని.. పోతాయని.. కార్యకర్త శాశ్వతంగా ఉంటారని చెప్పారు. ఆర్థికంగా టిడిపి కార్యకర్తలను అభివృద్ధి చేసేందుకు ఆలోచిస్తున్నాం అని అన్నారు. అభివృద్ధికోసం కూటమి ఐక్యంగా ఉండాలని చంద్రబాబు కోరారు. 2029 లో మరింత మెజార్టీతో కూటమిని గెలిపించాలని, గతంలో సోషల్ రీ ఇంజనీరింగ్ చేసిన మంచి ఫలితాలు సాధించామని ఆనందం వ్యక్తం చేశారు. దళితులు, బలహీన వర్గాలకు పదవులు ఇచ్చామన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా మహిళలను అభివృద్ధి చేస్తామని, లక్ష మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకరమైన కామెంట్స్ చేస్తే తాట తీస్తామని చెప్పారు. ఆగష్టు 15 నుంచి ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణమని, దీపం-2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు అండగా ఉంటామని, అరకు కాఫీకి బ్రాండ్ క్రియేటివ్ చేస్తున్నామని, పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.న్టీఆర్ స్థాపించిన పసుపు జెండాకు 43 ఏళ్లు.. తెలుగుజాతి మొత్తం ఆరాధించే ఏకైక నేత ఎన్టీఆరే అన్నారు టీడీపీ అధితే, ఏపీ సీఎం చంద్రబాబు.. కడపలో జరుగుతున్న మహానాడులో రెండో రోజు చంద్రబాబు మాట్లాడుతూ.. మళ్లీ జన్మ ఉంటే తెలుగు గడ్డపై పుడతా అన్నారు.. కార్యకర్త నా హై కామెండ్ కార్యకర్తె సుప్రీం.. తొలిసారిగా 65 మంది యువత కు సీట్లు ఇచ్చాం.. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా గెలిచారు.. లోకేష్ 6 శాసనాలు ప్రవేశ పెట్టారు.. ఆయనకు ఉన్న నాలెడ్జితో మంచి ఆలోచనలు చేస్తున్నారు అని ప్రశంసలు కురిపించారు..కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు లో రెండో రోజైన నేడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా సభా వేదికపై ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగు జాతికి పండగ రోజు.. ఒక వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం చరిత్రలో చూడలేదన్నారు సీఎం చంద్రబాబు.. . తెలుగు సినీ చరిత్రలో ఎవరెస్టుగా ఎన్టీఆర్ ఎదిగారు. నీతి, నిజాయతీ, పట్టుదల ఆయన ఆయుధాలుగా అభివర్ణించారు.. 33 ఏళ్లు వెండితెరకు.. 13 ఏళ్లు రాజకీయాల్లో అద్వితీయ చరిత్ర సృష్టించారని ప్రశంసలు కురిపించారు.. ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా.. రైతులకు నేస్తం. అధికారం అంటే బాధ్యత.. పదవి అంటే సేవ అని నిరూపించారని గుర్తుచేశారు.. అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్.. పాలకులు అంటే సేవకులని చెప్పి దేశ రాజకీయాల అర్థాన్నే మార్చిన వ్యక్తి ఆయన అని కొనియాడారు చంద్రబాబు..టీడీపీ కొత్తతరహ పరిపాలన కు శ్రీకారం చుట్టింది.. ఎప్పటికి అప్పుడు ప్రజాఅభిప్రాయం తీసుకుంటున్నాము.. కార్యకర్తలే అధినేతలుగా మహానాడు నిర్వహిస్తున్నాం అన్నారు చంద్రబాబు.. కొన్ని నియోజకవర్గాల్లో ఓడినా మెజార్టీ వచ్చిందన్నారు.. అయితే, ఎన్టీఆర్ రూపొందించిన పసుపు జెండా శాశ్వతంగా ఉంటుంది. తెలుగు జాతి ఉన్నంతవరకు ప్రజలకు ఎన్టీఆర్ గుర్తుంటారు. తెలుగు ప్రజల నమ్మకం, విశ్వాసం, భరోసా.. టీడీపీ జెండా అన్నారు చంద్రబాబు..తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఇప్పటికే ఆయన ఆ పదవిలో 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. 1995 లో తొలిసారి పార్టీ పగ్గాలు చేపట్టిన ఆయన అప్పటి నుంచి కొనసాగుతునే ఉన్నారు. టీడీపీ అధ్యక్ష ఎన్నిక ప్రతి రెండేళ్లకొకసారి జరుగుతుంది. 2014 రాష్ట్ర విభజన వరకు పార్టీ అధ్యక్షునిగా ఆయన ఉన్నారు. ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.కాగా నేడు మహానాడులో పార్టీ కార్యవర్గాన్ని ఎన్నుకొనేందుకు నోటిఫికేషన్ విడుదల అయింది. మొదట అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగిన తర్వాత మిగిలిన కార్యవర్గం ఏర్పాటు అవుతుంది. అయితే టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు అధ్యక్షపదవి ఏకగ్రీవం అవుతూనే ఉంది.ఇక పార్టీ అధ్యక్షపదవికి చంద్రబాబు ఒక్కరే నామినేషన్ వేశారు.. దీంతో ఆయనను జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు..

## కరోనాతో వణికిపోతున్న అమెరికా..

సంఖ్య భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం అమెరికాలో నమోదవుతున్న కొవిడ్ కేసుల్లో అత్యధికం ఎన్బీ.1.8.1 వేరియంట్ వల్లనేనని సీడీసీ వెల్లడించింది. చైనాతో పాటు ఇతర ఆసియా దేశాల్లో కూడా ఈ వేరియంట్ కారణంగానే కేసులు పెరుగుతున్నట్లు సమాచారం.పిల్లలు, వయసు పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ వైరస్ ప్రాణాంతకంగా మారుతోందని నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాషింగ్టన్, కాలిఫోర్నియా, న్యూయార్క్ సిటీ, వర్జీనియా వంటి రాష్ట్రాల్లో ప్రతిరోజూ కొత్త వేరియంట్ కేసులు బయటపడుతున్నాయని అధికారులు తెలిపారు. విమానాశ్రయాల్లో విదేశీ ప్రయాణికులకు నిర్వహిస్తున్న పరీక్షల్లో చైనా, జపాన్, దక్షిణ కొరియా, ఫ్రాన్స్ తదితర దేశాల నుంచి వస్తున్న వారిలో ఈ ఎన్బీ.1.8.1 వేరియంట్‌ను గుర్తిస్తున్నారు.భారతదేశంలో కూడా కొవిడ్ కేసుల సంఖ్యలో పెరుగుదల కనిపిస్తోంది. గత మంగళవారం నాటికి దేశవ్యాప్తంగా 1,017 కొత్త కేసులు నమోదయ్యాయి. అయినప్పటికీ, ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు భరోసా ఇస్తున్నారు. అప్రమత్తంగా ఉంటూ, సాధారణ నివారణ చర్యలు పాటిస్తే సరిపోతుందని వారు స్పష్టం చేస్తున్నారు.ప్రధానంగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో కేసులు ఎక్కువగా నమోదవుతున్నప్పటికీ, గత కొవిడ్ వేవ్‌లతో పోలిస్తే ప్రస్తుత ఇన్ఫెక్షన్ల సంఖ్య చాలా తక్కువగానే ఉందని వైద్యులు తెలిపారు. కొవిడ్ బారిన పడుతున్న వారిలో వ్యాధి తీవ్రత కూడా తక్కువగా ఉంటోందని, అత్యధిక శాతం మంది రోగులకు ఓపీడీ (ఔట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్)లోనే చికిత్స అందించి పంపిస్తున్నామని వెల్లడించారు.దగ్గు, గొంతు నొప్పి లేదా ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఇళ్లకే పరిమితమై వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉందని వైద్యులు నిర్ధారించి, సూచిస్తే తప్ప మిగిలిన వారు బూస్టర్ డోస్ తీసుకోవాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## శేర్లింగంపల్లి నియోజకవర్గంలో సోషల్ ఎకనామికల్ సర్వే చేయండి. పానుగంటి పర్వతాలు





**శేరిలింగంపల్లి. ఈరోజు తెలంగాణ మే 28**

గత ప్రభుత్వాలు. పేదలను మరిచిపోయి. గద్దె దిగినారు. ఈ ప్రభుత్వమైనా పేదవారికి. సొంతింటి కలలు నెరవేర్చాలని. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు అన్నారు.

ఈరోజు శేర్లింగంపల్లి తాసిల్దార్ గారికి. కలిసి వినతి పత్రం ఇచ్చి శేర్లింగంపల్లిలో ఇల్లు లేని వారు వెనుకబడినటువంటి వారిని సోషల్ ఎకనామికల్ సర్వే చేసి గుర్తించాలని. అర్హులైన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని. లేనిపక్షంలో అన్యాక్రాంతమైపోతున్న ప్రభుత్వ భూములు గుర్తించి. సిపిఐ పార్టీగా మేమే పేదవారికి గుడిసెలు వేసి 60 గజాల చొప్పున పంచుతాం.

తెలంగాణ సాయుధ పోరాటం చేసి వేల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీ కమ్యూనిస్టుది అని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది... గారు సానుకూలంగా స్పందించి కలెక్టర్ గారికి తెలిపి సోషల్ ఎకనామికల్ సర్వే చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రామకృష్ణ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి. కే చందు యాదవ్. రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ సభ్యులు. తుపాకుల రాములు. ఏఐటీయూసీ మండల అధ్యక్షులు. బి నారాయణ. రఘు. చంద్రమ్మ. బంగారి. తదితరులు పాల్గొన్నారు

## ఘనము గా ఎన్టీరామారావు 102 వ జన్మదిన వేడుకలు...



**కొల్లాపూర్, మే 28.(ఈ రోజు తెలంగాణ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 జన్మదిన వేడుకలను కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోను, రామాపురం, చిన్నంబావి మండల కేంద్రం లో తెలుగుదేశం పార్టీ అభిమానులు బుధవారం రోజు ఘనము గా నిర్వహించుకున్నారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో ఎన్టీఆర్ చౌరస్తా లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహము దగ్గర కొబ్బరికాయలు కొట్టి ఊదు బత్తీలు వెలిగించి,విగ్రహానికి పూలమాల లు వేసి తెలుగుదేశం పార్టీ నాయకులు అంజలి ఘటించారు.

కేక్ కట్ చేసి స్థానిక ప్రజలకు స్వీట్స్, పండ్లు, ఆహారపు పొట్లాలు అందజేసి తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకుంటూ జై ఎన్టీఆర్, జై జై ఎన్టీఆర్, ఎన్టీఆర్ అమర్ రహే, అన్నా నిన్ను మరువం, జై తెలుగుదేశం, జై జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భం గా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు సరిగ్గా 43 సంవత్సరాల క్రితం తెలుగు మాట్లాడే వారందరికీ ఒక రాజకీయ పార్టీ కావాలి అనే సదుద్దేశం తో తెలుగుదేశం పార్టీ ని స్థాపించి "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు" అని నినాదం తో పేదవాడికి తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి వస్త్రాలు ( కూడు, గూడు, గుడ్డా) మూడు విధానపరమైన విధానాలతో నేరు గా ప్రజల్లోకి వెళ్లి తొమ్మిది నెలల అనతి కాలం లోనే తెలుగుదేశం పార్టీ ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అధికారం లోకి తీసుకువచ్చి రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమాన్ని సమపాల్లో అందించిన నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. అంతే కాకుండా నందమూరి తారక రామారావు అధికారం లోకి వచ్చిన వెంబడే పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇల్లు , జనతా వస్త్రాలు, ఆస్తి హక్కులో పురుషులతో సమానం గా మహిళలకు కూడా సగభాగం, మాండలిక వ్యవస్థ లాంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసిన నాయకుడు అని అన్నారు. నందమూరి తారక రామారావు 102 వ జన్మదిన వేడుకల కార్యక్రమం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బరిగల సత్యనారాయణ యాదవ్, పెంట్లవెల్లి మండల అధ్యక్షులు కాట మోనీ రామకృష్ణ గౌడ్, ఆకున మోని చంద్రయ్య యాదవ్, చిన్నంబావి మండల అధ్యక్షులు ఎం.డి హస్నొ ద్దీన్ , కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉరి సుధాకర్, చందన్ గౌడ్, బాపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి. ప్రతి గుండెలో నిలిచిన గొప్ప నాయకుడు నందమూరి తారక రామ రావు

**శేర్లింగంపల్లి. ఈరోజు తెలంగాణ. మే 28** తెలుగుజాతి ఇలవేలుపు, మరణం లేని జననం,తెలుగుజాతి కీర్తి మకుటం, తెలుగునేల ముద్దుబిడ్డ, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ, గౌరవ మాజీ ముఖ్యమంత్రి వర్యులు , స్వర్గీయ డాక్టర్ శ్రీ నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో పద్మ శ్రీ, స్వర్గీయ డాక్టర్ శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి గౌరవ కార్పొరేటర్లు శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు, ,శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు, శ్రీ నార్నె శ్రీనివాస రావు గార్ల తో కలిసి పూలమాల వేసి ఘన నివాళ్ళుర్పించిన గౌరవ పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు.ఈ సందర్బంగా పిఎసి చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన మాహోనుభావుడు , విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు గారు ,ఎన్టీఆర్ గారి 102వ జయంతి ని పురస్కరించుకుని జయంతి వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో, విశ్వ విఖ్యాత నట సార్వాభౌమునిగా యావత్ ప్రపంచానికి ఆయన ఒక కళాప్రవీనుడిగా, కుల,మత బేధం లేకుండా అందరి అభివృద్ధి కోసం కృషి చేసిన సాక్షాత్ భగవత్ స్వరూపుడుగా అందరివాడు అయినటువంటి మన అన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీ.శే. శ్రీ.నందమూరి తారకా రామారావు గారికి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, పిఎసి చైర్మన్ గాంధీ గారు తెలియజేసారు . అదేవిదంగా ఎంతో మందికి ఆయన స్పూర్తి ప్రదాత అని పి ఏ సి చైర్మన్ గాంధీ గారు కొనియాడారు.రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది



జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు, పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం కైవసం చేసుకొని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నానుడి నిజం చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం గా ముందుకు వెళ్లారని బడుగు బలహీన వర్గాలకు, యువత కు రాజకీయ అవకశాలు కలిపించి కొత్త అధ్యాయం ఎన్టీఆర్ గారుసృష్టించారని ,

**మరణం లేని జననం.**

తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ గారు అని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మహానుభావుడు అని ,పేదవాడు బ్రతకడానికి కనీస అవసరాలైన తిండి, గూడు, బట్ట అని నమ్మి వాటిని కల్పించి వారి జీవితాలలో వెలుగు నింపారని, అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందించిన పరిపాలన దక్షకుడు అని, పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేశారాని, ఆస్తి హక్కు కలిపించారని, మహిళలకు రిజర్వేషన్ ,మహిళ సాధికారికథకు విశేష కృషి చేసిన మహాను బావుడు ఎన్టీఆర్ గారు అని పిఎసి చైర్మన్ గాంధీ గారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, శ్రేయాబిలాషులు,ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి, సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల జయప్రదానికి ఇంటింటికీ సీపీఐ ప్రచార కార్యక్రమం

**కుత్బుల్లాపూర్. ఈరోజు తెలంగాణ. మే 28** ప్రజా సమస్యల పరిష్కారానికి,మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లో ఆగస్టు 19-22 వరకు జరగనున్న సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల జయప్రదానికి ఇంటింటికీ సీపీఐ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్. బోస్ తెలిపారు. నూతనంగా ఏర్పడిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జరిగింది. ఈ సమావేశం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ.దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్. బోస్ మాట్లాడుతూ పాలకులు ప్రజల సమస్యలను విస్మరించారని, ఎన్నికల్లో నెగ్గిన తరువాత అధికారం చేపట్టిన పాలకులు కాలయాపన చేస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదే విధంగా నేడు దేశంలో అమయాక మావోయిస్టులు, ఆదీవాసీలను హననం చేస్తూ నరేంద్రమోదీ, అమిత్ షా నేత్రానందం పొందుతున్నారని, ఈ హననం ముమ్మాటికీ పౌర హక్కుల ఉల్లంఘన చర్య అని వారు అన్నారు. దేశంలో పూర్తిగా విభజన మత రాజకీయాలకు కేంద్ర ప్రభుత్వం తెరలేపిందని, మతాల మధ్య చిచ్చు పెట్టే మోడీ విధానాలను దేశ పౌరులు తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఆగస్టు 19-22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లో సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని, ఈ మహాసభలకు సంబంధించిన ఆహ్వాన సంఘ కమిటీని జూన్ 4వ తేదీన కుత్బుల్లాపూర్ లో ఏర్పాటు చేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.యూసుఫ్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారానికి




సీపీఐ నిరంతర కృషి చేస్తుందని వారు అన్నారు. సీపీఐ రాష్ట్ర మహాసభలకు మేడ్చల్ జిల్లా ఆతిధ్యం ఇవ్వడం గర్వకారణంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలకు పిలుపుణిస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజీ. సాయిలు గౌడ్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, శంకర్ రావు,తోటపల్లి శంకర్, హరినాథ్ రావు, స్వామి, కె. ధర్మేంద్ర, జె. లక్ష్మీ,కృష్ణ, నర్సింహులు,శ్రీనివాస్, టి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

## మా గోస పట్టించుకోండి అంటూ తహసిల్దార్ కాళ్లు పట్టుకున్న మహిళా రైతులు



నర్సింహులపేట మే 28 ఈరోజు తెలంగాణ ప్రతినిధి కొమిరే యాకయ్య

మాగోస పట్టించుకోండి సార్ అంటూ మహిళా రైతులు తహసిల్దార్ కాళ్లు పట్టుకొని వేడుకున్న సంఘటన మహబూబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రంలో బుధవారం జరిగింది గత నెల రోజులుగా పి ఎస్ సి ఎస్ కొనుగోలు కేంద్రంలో దాన్యం పోశామని కాంటాలు కావడంలేదని ధాన్యం కొనుగోలు చేయడం లేదని తమ గోస ఎవరు పట్టించుకున్న పాపాన పోవడం లేదని మండలంలోని పిచ్చిరాం తండకు చెందిన భూక్యగోరి భూక్య వీరి లు ఆందోళన చేయడంతో విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న తహసిల్దార్ రమేష్ బాబు వచ్చి మాట్లాడుతుండగా మహిళా రైతులు కాళ్లు పట్టుకొని మా ధాన్యాన్ని తరలించాలని వేడుకున్నారు జోక్యం చేసుకొని ఆయన సర్ది చెప్పారు కొన్ని రోజులు అయితే మళ్లీనారు పోయాలని యాసంగి ధాన్యమే కొనకపోతే వానాకాలం ఎలా సాగు చేస్తామంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ తమ ధాన్యాన్ని తరలించాలని కోరుతున్నారు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.. పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు



శేర్లింగంపల్లి.ఈరోజు తెలంగాణ. మే 27శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ ఎన్టీఆర్ సర్కిల్, భాగ్యనగర్, ఎల్లమ్మబండ మరియు పలు కాలనీలలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరేఖపూడి గాంధీ గారితో, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ గార్లతో కలిసి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత నేత అని అన్నారు. తన నటనతో ప్రత్యేక గుర్తింపు సాధించుకుని, ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి, విలక్షణ నటుడిగా, రాజకీయ నాయకుడిగా, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎన్టీఆర్ గారు అన్నిరంగాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఈ వేడుకల్లో శేరిలింగంపల్లి డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, పవన్ కుమార్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, తదితర డివిజన్ల సీనియర్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరంలో ఘనంగా పోచమ్మ బోనాలు.



**గన్నేరువరం. ఈరోజు తెలంగాణ మే 28**గన్నేరువరం మండల కేంద్రంలో మాదిగ కులస్థుల ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయలుదేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులు అంత పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లెల చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాతంగి అనిల్, కావ్వంపెల్లి మునీందర్, పాము లింగయ్య ,వేదిరే శ్రీనివాస్ ,కవ్వంపెల్లి నగేష్ ,శివ, కిరణ్, రామంచ అజయ్, వడ్లకొండ ఎల్లయ్య, రాయమల్లు, నాగరాజు, బుడిగే సాగర్, ఆంజనేయులు ,లింగయ్య, రాజయ్య, లచ్చయ్య ,అనిల్ , పెద్దలు, మహిళలు , చిన్నారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మూడవ ప్రపంచ యుద్ధం ఖచ్చితంగా జరుగుతుంది.. రష్యా మాజీ ప్రెసిడెంట్ సంచలన వ్యాఖ్యలు



ట్రంప్ ప్రకటనపై రష్యా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత భద్రతా మండలి డిప్యూటీ చైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ తీవ్రంగా స్పందించారు. తనకు ఒకే ఒక విషయం తెలుసు అని ఆయన అన్నారు. పుతిన్‌ను హెచ్చరిస్తే మరింత ప్రమాదం పొంచి ఉందన్నారు. ట్రంప్ వ్యాఖ్యలు మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చని హెచ్చరించారు.%అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను మరోసారి హెచ్చరించారు. పుతిన్ నిప్పుతో చెలగాటం ఆడుతున్నారని ఆయన సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై కొనసాగుతున్న వైమానిక దాడుల తర్వాత ట్రంప్ ఈ ప్రకటన చేశారు. తాను లేకుంటే రష్యాకు చాలా ప్రమాదం జరిగి ఉండేదని ఆయన అన్నారు. ఇదిలావుంటే, ఈ వారం చివరి నాటికి రష్యాపై కొత్త ఆంక్షలు విధించే విషయాన్ని ట్రంప్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఆదివారం(మే 26) విలేకరులతో మాట్లాడిన ట్రంప్, ఆంక్షలను పెంచడం గురించి సంకేతాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పుతిన్‌ను ఓ పిచ్చివాడుగా అభివర్ణించారు.ట్రంప్ ప్రకటనపై రష్యా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత భద్రతా మండలి డిప్యూటీ చైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ తీవ్రంగా స్పందించారు. తనకు ఒకే ఒక విషయం తెలుసు అని ఆయన అన్నారు. పుతిన్‌ను హెచ్చరిస్తే మరింత ప్రమాదం పొంచి ఉందన్నారు. ట్రంప్ వ్యాఖ్యలు మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చని హెచ్చరించారు. పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు సహాయం చేయడం ఆపకపోతే, ఉక్రెయిన్‌లోని బఫర్ జోన్ పోలాండ్‌కు చేరుకుంటుందని మెద్వెదేవ్ ఒక వీడియోను విడుదల చేశారు. తనను తాను ప్రపంచ శాంతి దూతగా చెప్పుకుంటున్న ట్రంప్‌నకు గట్టి హెచ్చరికగా మెద్వెదేవ్ ట్వీట్ చేస్తూ, "పుతిన్ అనే నిప్పుతో ఆడుకోవడం నిజంగా మంచిది కాదు. ప్రస్తుతం నాకు నిజంగా ఒక విషయం మాత్రం అర్థమవుతోంది. అది మూడవ ప్రపంచ యుద్ధం. ట్రంప్ దీన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను!" అని ట్వీట్ చేశారు.వాస్తవానికి, ఉక్రెయిన్, రష్యా మధ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గించేలా ట్రంప్ చర్చలు జరిపారు. పుతిన్‌తో రెండు గంటలకు పైగా ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్, రష్యా చర్చలు వెంటనే ప్రారంభమవుతాయని ట్రంప్ అన్నారు. ట్రంప్ చొరవతో స్పందించిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. ఉక్కెయిన్‌తో యుద్ధం ముగించేందుకు సిద్ధమని ప్రకటించారు. ఇంతోనే మే 24న ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి చేసింది. రష్యా 9 బాలిస్టిక్ క్షిపణులు, 60 క్రూయిజ్ క్షిపణులు, 298 డ్రోన్లతో కీవ్ పై దాడి చేసింది. ఆ తర్వాత ట్రంప్ పుతిన్‌ను బహిరంగంగా విమర్శించారు. మరోసారి దాడి జరగడంతో పుతిన్‌ను పిచ్చివాడుగా అభివర్ణించాడు డొనాల్డ్ ట్రంప్.ఉక్రెయిన్‌పై రష్యా తన దాడులను కొనసాగిస్తుండగా, కాల్పుల విరమణ చర్చల్లో పాల్గొనాలని అమెరికా అధ్యక్షుడు పదేపదే చేసిన పిలుపులను పట్టించుకోకపోవడంతో, పుతిన్‌పై ట్రంప్‌నకు పెరుగుతున్న నిరాశ మధ్య మరోసారి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. పుతిన్ "నిప్పుతో ఆటలాడుతున్నారని" ట్రంప్ మండిపడ్డారు. ఆయన జోక్యం లేకుండా రష్యాలో ఇప్పటికే చాలా చెడ్డ విషయాలు జరిగి ఉండేవి అని ట్రంప్ మంగళవారం ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. అయితే, ఆ నిజంగా చెడ్డ విషయాలు ఏమిటో ట్రంప్ పేర్కొనలేదు.ఆట ముగిసిపోయిందని పుతిన్‌కు గుణపాఠం చెప్పేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ సెనేటర్ చక్ గ్రాస్లీ డిమాండ్ చేశారు. అదే సమయంలో, రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం, డెమొక్రాట్ రిచర్డ్ బ్లూమెంటల్ కూడా రష్యన్ చమురు, గ్యాస్, ముడి పదార్థాలను కొనుగోలు చేస్తున్న దేశాలపై ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు.ఇదిలావుంటే, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హెలికాప్టర్‌ను ఉక్రెయిన్ కూల్చివేసేందుకు ప్రయత్నించిందని రష్యా ఆరోపించింది. రష్యన్ వైమానిక దళం మేజర్ జనరల్ యూరి డాష్కిన్ ప్రకారం, పుతిన్ మే 20న కుర్స్క్‌ను సందర్శించారు. ఈ సమయంలో ఉక్రెయిన్ వైమానిక దళం 46 డ్రోన్లతో పుతిన్ హెలికాప్టర్‌పై దాడి చేసిందని, అయితే అన్ని డ్రోన్‌లను కూల్చివేశామని డాష్కిన్ చెప్పారు.గత ఏడాది ఆగస్టులో ఉక్రేనియన్ సైన్యం ఆకస్మిక దాడి చేసి 1,100 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని స్వాధీనం చేసుకున్న ప్రదేశం కుర్స్క్. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఒక విదేశీ సైన్యం రష్యన్ గడ్డపై దాడి చేయడం ఇదే మొదటిసారి. ఈ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు, ఇప్పుడు ఈ భూమి మళ్ళీ రష్యా నియంత్రణలోకి వచ్చిందని పుతిన్ అన్నారు. ప్రజలు తమ ఇళ్లకు తిరిగి వెళ్లేందుకు వీలుగా ఇక్కడి మందుపాతరలను తొలగించడానికి సైనికులను పంపాలని ఆయన ఆదేశించారు.

# నేడే నల్లమలలో జిల్లా లోని పాత్రికేయులకు శిక్షణ తరగతులు .

**కొల్లాపూర్ మే 28. (ఈరోజు తెలంగాణ ప్రతినిధి** యస్.పి. మల్లికార్జున సాగర్)నాగర్ కర్నూల్ జిల్లాలోని జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ తరగతులు గురువారం నుండి ప్రారంభమవుతాయని నాగర్ కర్నూల్ జిల్లా డిపిఆర్ఓ తెలియజేశారు.




తొలి రోజు సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు , అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరవుతున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మీడియా కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు అలాగే దిశ ఎడిటర్ మార్కండేయ , పత్రిక సంపాదకులు కె .శ్రీనివాస్, దిలీప్ రెడ్డి, ఆర్ రామారావు తదితరులు హాజరవుతున్నారని డిపిఆర్ఓ తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల ప్రాంతం లోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామం లో అటవీ శాఖ వనమాలిక వద్ద తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సహకారం, జిల్లా అటవీ శాఖ వారి సౌజన్యం తో జర్నలిస్టుల రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఈ శిక్షణా తరగతులకు జిల్లా లో నీ వివిధ దినపత్రికలు చానల్స్ కు సంబంధించిన 124 మంది జర్నలిస్టులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలంగాణ మీడియా కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు లు తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులు మొదటిరోజు గురువారం 29న ఉదయం 10 గంటలకు ప్రారంభ సమావేశం నిర్వహిస్తున్నామని తదుపరి శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని ఈ క్రమం లో మధ్యాహ్నం 12 గంటల నుండి మధ్యాహ్నం 1:10 గంటల వరకు తెలంగాణ జర్నలిస్టుల గతం, వర్తమానం భవిష్యత్తు- మీడియా ధోరణి అనే అంశం పై ప్రముఖ సంపాదకులు కే. శ్రీనివాస్, మధ్యాహ్నం 1:30 గంటల నుండి 2 గంటల వరకు భోజన విరామం, మధ్యాహ్నం 2 గంటల నుండి 3:10 గంటల వరకు భాష- తప్పొప్పులు, దిద్దుబాటు అనే అంశం పై విశాలాంధ్ర ఎడిటర్ ఆర్. శ్రీనివాసరావు, మధ్యాహ్నం 3:10 నుండి 4: 20 గంటల వరకు సమాచార హక్కు చట్టం 2005, జర్నలిస్టులకు దోహదం అనే అంశం పై ఆర్టిఐ మాజీ కమిషనర్ సీనియర్ జర్నలిస్టు దిలీప్ రెడ్డి, సాయంత్రం 4: 20 గంటల నుండి 5:30 గంటల వరకు వార్తా కథనాలు ప్రత్యేక కథనాలు అనే అంశం పై "దిశ" ఎడిటర్ మార్కండేయ తరగతులు ఉంటాయనీ వారు తెలియజేశారు. రెండవ రోజు శిక్షణ తరగతుల్లో భాగం గా శుక్రవారం 30 తేదీన ఉదయం 10 గంటల నుండి 11 :10 గంటల వరకు నైతిక నియమావళి మీడియా-చట్టాలు అనే అంశం పై తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, ఉదయం 11 10 నుండి మధ్యాహ్నం 12 :10 గంటల వరకు ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా అనే అంశం పై ఎడిటర్ పరిశోధనాత్మక కథనాలు టైమ్స్ ఆఫ్ ఇండియా సుధాకర్ రెడ్డి, మధ్యాహ్నం 12:20 గంటల నుండి 1:10 గంటల వరకు గ్రామీణ వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియా అనే అంశం పై సీనియర్ జర్నలిస్ట్ చీఫ్ ఎడిటర్ 99 టీవీ తోట భావనారాయణ, మధ్యాహ్నం 1:30 గంటల నుండి 2 గంటల వరకు భోజన విరామం, మధ్యాహ్నం 2 గంటల నుండి 3: 10 గంటల వరకు నేర వార్తలు, చేయాల్సినవి, చేయకూడనివి అనే అంశం పై ఎడిటర్ పరిశోధనాత్మక కథనాలు టైమ్స్ అఫ్ ఇండియా ఉడుముల సుధాకర్ రెడ్డి, మధ్యాహ్నం 3:10 గంటల నుండి 4: 20 గంటల వరకు జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఆర్డీఓ అధికారులతో ముఖాముఖి కార్యక్రమం సాయంత్రం నాలుగు 30 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుందని నాగర్ కర్నూల్ డి పి ఆర్ ఓ తెలియజేశారు.

# వామ్మో.. ఇవి గ్రహాంతరవాసుల అవశేషాలేనా? క్రూరంగా హింసించి చంపి మమ్మీలుగా మార్చారా?



పెరూలోని నాజ్కా ఎడారిలో కనుగొనబడిన మమ్మీలపై కొత్త ఫోరెన్సిక్ విశ్లేషణలు హింసాత్మక మరణాలకు ఆధారాలను వెల్లడించాయి. మరియా, మోంట్సెరాట్, ఆంటోనియో అనే మూడు మమ్మీలపై జరిగిన పరిశోధనలో గాయాలు, పగుళ్లు కనిపించాయి. ఈ ఆవిష్కరణ గ్రహాంతర జీవుల కంటే హింసాత్మక చర్యల ద్వారా మరణించిన వ్యక్తులకు సంబంధించి ఉండవచ్చని సూచిస్తుంది.
వామ్మో.. ఇవి గ్రహాంతరవాసుల అవశేషాలేనా? క్రూరంగా హింసించి చంపి మమ్మీలుగా మార్చారా?%పెరూలోని నాజ్కా ఎడారి ఒక ఆధునిక రహస్యానికి కేంద్రంగా మారింది. 2017 నుండి పొడువాటి పుర్రెలు, మూడు వేళ్లు, వింత రూపాన్ని కలిగి ఉన్న కొన్ని చిన్న, వింతైన మమ్మీలు ఇక్కడ ఉన్నాయి. వీటిని గుర్తించి మొదట్లో చాలా మంది వీటిని కల్పిత కథలుగా తోసిపుచ్చారు. అయితే 2023లో మెక్సికోలో %ఖఫీూ%లపై విచారణ సందర్భంగా వీటిని బహిరంగంగా ప్రదర్శించబడినప్పుడు వీటిపై మళ్లీ చర్చ మొదలైంది.

జర్నలిస్ట్, యూఫాలజిస్ట్ జైమ్ మౌసాన్ ద్వారా కనుగొనబడిన ఈ మమ్మీలను మొదట గ్రహాంతర అవశేషాలుగా చూపించారు. %ణచీూ% విశ్లేషణలు కొన్ని నమూనాలు పాక్షికంగా మానవులవని, మరికొన్ని తెలియని జాతులకు చెందినవని చూపించాయి, ఈ మర్మమైన జీవులు ఎలా చనిపోయి ఉంటాయనే దానిపై కూడా చర్చలు జరిగాయి. ఈ మమ్మీలలో కొన్ని సహజంగా లేదా ఆచారబద్ధమైన ఖననం ద్వారా చనిపోయి ఉండకపోవచ్చని ఇప్పుడు కొత్త ఫోరెన్సిక్ పరీక్షల శ్రేణి సూచిస్తుంది. కొత్త ఆధారాలు హింసాత్మక, బాధాకరమైన మరణాలను సూచిస్తున్నాయి.
మెక్సికన్ నేవీ మెడికల్ డిపార్ట్‌మెంట్ మాజీ డైరెక్టర్ డాక్టర్ జోస్ జాల్స్ ఇటీవల నిర్వహించిన విశ్లేషణ, కొత్త వివరాలను ముందుకు తెచ్చింది. డైలీ స్టార్ ప్రకారం.. జాల్స్ 21 మమ్మీ చేయబడిన మృతదేహాలను పరిశీలించి, ముఖ్యంగా మరియా, మోంట్సెరాట్, ఆంటోనియో అనే ముగ్గురు మృతదేహాలు హింసాత్మకంగా మరణించిన సంకేతాలను చూపించాయని నిర్ధారించారు. 35, 45 సంవత్సరాల మధ్య వయస్సు గల 5'6″ ఎత్తు గల మహిళగా భావిస్తున్న మరియాకు గాయం ఉన్నట్లు స్పష్టమైన సంకేతాలు కనిపించాయి. జాల్స్ పరీక్షలో "ఆమె దిగువ కటి భాగంలో లోతైన కోత, కాటు గుర్తులు, ఆమె తోక ఎముక నుండి తుంటి వరకు విస్తరించి ఉన్న బహుళ చిన్న పంక్చర్ గాయాలు బయటపడ్డాయి. ఆ ప్రాంతంలోని చర్మం, కొవ్వు తొలగించబడ్డాయి, తోక ఎముక వెన్నుపూసలు రెండు విరిగిపోయాయి అని ఆయన ఇంకా చెప్పారు. జిగ్‌జాగ్ ఆకారపు గాయం ఆమె ప్రాణాంతకంగా పడిపోయి ఉండవచ్చని సూచించింది. ఈ సాక్ష్యం హింసాత్మక, బాధాకరమైన మరణాన్ని బలంగా సూచిస్తుందని జాల్స్ నిర్ధారించారు.
మోంట్సెరాట్ విషయంలో %జు% స్కాన్ ఐదవ, ఆరవ పక్కటెముకల మధ్య ఛాతీ గాయం, స్కాపులా, పక్కటెముకలలో పగుళ్లు కనిపించాయి. వారు మరణించినప్పుడు వీపును గట్టి ఉపరితలంపై ఉంచి నిటారుగా ఉందని ఆ స్థానం సూచించింది. అంతేకాకుండా, మరియా మాదిరిగానే మోంట్సెరాట్ కూడా పొడుగుచేసిన పుర్రె, మూడు వేళ్లు, అలాగే చెక్కుచెదరకుండా ఉన్న అంతర్గత అవయవాలను కలిగి ఉందని మరొక ముఖ్యమైన నిర్ధారణ. పెరూ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ డేవిడ్ రూయిజ్ వెలా అధ్యయనం చేసిన ఆంటోనియో శరీరంపై ప్రాణాంతకమైన కత్తిపోటు గాయం ఉన్నట్లు వెల్లడైంది. గాయం తీవ్రంగా ఉందని డాక్టర్ వెలా నివేదించారు, పక్కటెముకలు విరిగిపోయాయి, కాలేయం, ఉదరంతో సహా అంతర్గత అవయవాలు చిల్లులు పడ్డాయి. ఈ శరీరాలు 100 శాతం నిజమైనవి, సేంద్రీయమైనవి, ఒకప్పుడు సజీవంగా ఉన్నాయని చెప్పడానికి ఇవి ఇంకా స్పష్టమైన ఆధారాలు అని జాల్స్ అన్నారు.

# భర్తల్ని చితకగొట్టి నోరు మూయించే భార్యలు ఏ దేశంలో ఎక్కువ? మన దేశంలోని భార్యలు ఎన్నో స్థానంలో ఉన్నారంటే..

గృహ హింస అంటే సర్వసాధారణంగా భార్యలను భర్త వేధిస్తుండమే అని ఎక్కువ మంది భావిస్తున్నారు. అందుకే స్త్రీ రక్షణ కోసం గృహ హింస చట్టం కూడా ఉంది. అయితే ఇటీవలి ఐక్యరాజ్యసమితి గృహ హింస గురించి ఒక షాకింగ్ నివేదికను వెల్లడించింది. ఇవి విన్నవారు దిగ్భ్రాంతికి గురవుతున్నారు. ఈ నివేదిక ప్రకారం భర్తలను కొట్టే భార్యలు ఎక్కువగా ఏ దేశంలో ఉన్నారో తెలియజేసింది. సాధారణంగా స్త్రీలను గృహ హింస బాధితులుగా పరిగణిస్తారు. అయితే ఇప్పుడు ఈ అధ్యయనం పురుషులు కూడా గృహ హింసను ఎదుర్కొంటున్నారని తెలియజేస్తుంది.గృహ హింస విషయానికి వస్తే చాలా మంది మహిళలు మాత్రమే బాధితులు అని పురుషులు హింసకు పాల్పడుతున్నారని నమ్ముతారు. అయితే ఐక్యరాజ్యసమితి నుంచి ఇటీవల వచ్చిన ఒక నివేదిక ఈ ఆలోచనను సవాలు చేస్తుంది. నివేదిక ప్రకారం చాలా దేశాలలో మహిళలు కూడా గృహ హింస ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పురుషులు, ముఖ్యంగా భర్తలు భార్య బాధితులుగా మారుతున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే భార్యలు తమ భర్తలను కొట్టే కేసులు వేగంగా పెరుగుతున్న జాబితాలో భారతదేశం మూడవ స్థానంలో ఉంది.ఐక్యరాజ్యసమితి నేర గణాంకాల ప్రకారం ఈజిప్టులో భర్తలు గృహ హింసను ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. ఆ దేశ కుటుంబ కోర్టు ప్రకారం గృహ హింస బాధితులైన భర్తలలో 66 శాతం మంది విడాకులకు దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ జాబితాలో యునైటెడ్ కింగ్‌డమ్ రెండవ స్థానంలో ఉండగా భారతదేశం మూడవ స్థానంలో ఉంది. భారతదేశం వంటి సాంప్రదాయ



సమాజంలో ఈ సంఖ్య ఖచ్చితంగా దిగ్భ్రాంతికరమైనది. అయితే మన దేశంలోని వాస్తవిక పరిస్థితి ఏమిటంటే చాలా మంది పురుషులు తమ ఇంట్లో పెడుతున్న హింసని .. భార్యలు పెడుతున్న కష్టాలను నిశ్శబ్దంగా భరిస్తున్నారు.గృహ హింస అంటే భర్త తన భార్యపై చేయి ఎత్తడం అని సాధారణ భావన. అయితే ఈ నివేదిక హింసకు లింగం సంబంధం లేదని.. అది ఎవరిపైనైనా, ఎవరైనా చేయవచ్చు అని తెలియజేస్తుంది. మహిళలు కొన్నిసార్లు కోపం, నియంత్రణ కోరిక లేదా ఒత్తిడి కారణంగా తమ భర్తలపై శారీరక హింసకు పాల్పడుతున్నారు.

సమాజంలో ఈ విషయంపై బహిరంగ చర్చ జరగక పోవడం వల్ల ఈ అంశం చాలా కాలంగా నిర్లక్ష్యం చేయబడుతోంది.ఐక్యరాజ్యసమితి గుడ్‌విల్ అంబాసిడర్ ఎమ్మా వాట్సన్ కూడా తన ప్రసంగంలో మనం నిజంగా లింగ సమానత్వం వైపు వెళ్లాలనుకుంటే..హింస అనేది ఒక లింగానికి సంబంధించిన సమస్య కాదని మనం అర్థం చేసుకోవాలి అని అన్నారు. మహిళా సాధికారత అంటే పురుషులను బలహీనపరచడం కాదు.. అందరికీ సమాన హక్కులు , భద్రత కల్పించడం. పురుషులపై హింసను కూడా తీవ్రంగా పరిగణించకపోతే గృహ హింసకు వ్యతిరేకంగా చేస్తోన్న పోరాటం అసంపూర్ణంగా మిగిలిపోతుందని చెప్పారు.
ఇప్పుడు గృహ హింసపై దృక్పథాన్ని మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.ఈ నివేదిక సమాజం తీరుని తెలియజేస్తున్న ఒక అద్దం లాంటిది. పురుషులు కూడా గృహ హింస బాధితులు అవుతున్నారనే విషయాన్ని మనం అంగీకరించాలి. స్త్రీల మాదిరిగానే పురుషులకు సహాయం, కరుణ, న్యాయం అవసరం. భారతదేశం వంటి దేశంలో పురుషులు ఎల్లప్పుడూ బలంగా ఉండాలని ఆశిస్తారు. అయితే ఇప్పుడు పురుషుల బాధను వినడం , అర్థం చేసుకోవడం చాలా ముఖ్యంగా మారింది. కనుక ఇప్పుడు సమాజంలో స్త్రీ, పురుష బేధాలు అనే రెండు అంశాలను ఒకే త్రాసుపై తూకం వేయవలసిన సమయం ఆసన్నమైంది

ఈరోజు తెలంగాణ ప్రజల ఆయుధం..


గురువారం 29 మే 2025

# ఈ సారి మరింత భయంకరంగా కరోనా..?

# బాబా వంగా చెప్పినట్టే జరిగి తీరుతుందా..?

ఈ సారి మరింత భయంకరంగా కరోనా..? బాబా వంగా చెప్పినట్టే జరిగి తీరుతుందా..? బాబా వంగా 2030లో తీవ్రమైన కొత్త వైరస్ వ్యాప్తిని అంచనా వేశారు. ప్రస్తుత కోవిడ్-19 పెరుగుదల ఆమె అంచనాలకు అనుగుణంగా ఉందా అనే చర్చ జరుగుతోంది. 1999లో రియో టాట్సుకి కూడా ఇదే విధమైన అంచనాలను వెల్లడించారు. బాబా వంగా మునుపటి అంచనాలు నిజమైనవి కావడంతో ఈ భవిష్యవాణిపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.%భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ కేసుల వ్యాప్తి పెరుగుతున్న నేపథ్యంలో మరోసారి బాబా వంగా అంచనాల గురించి చర్చ మొదలైంది. 2030లో కొత్త వైరస్ చాలా తీవ్రంగా వ్యాపిస్తుందని బాబా వంగా అంచనా వేశారు. కానీ, కరోనా వైరస్ అంతకు ముందే వ్యాప్తి చెందుతోంది. భవిష్యత్తు గురించి బాబా వంగా వేసిన పలు అంచనాలు ఇప్పటికే నిజం అయ్యాయి. ఇప్పుడు ఈ కరోనా విషయంలో కూడా ఆమె చెప్పిందే జరుగుతుందేమో అనే భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. చిన్న వయసులోనే చూపు కోల్పోయిన బాబా వంగా భవిష్యత్తు సంఘటనలను కచ్చితంగా అంచనా వేస్తారు. ఆమె చనిపోయే ముందు రాబోయే సంవత్సరాల్లో ఏం జరుగుతుందో పేర్కొన్నారు.

ఇప్పుడు కరోనా గురించి మాట్లాడుకుంటే.. 1999లో జపనీస్ రచయిత రియో టాట్సుకి "ది ఫ్యూచర్ యాజ్ ఐ సీ ఇట్" అనే పుస్తకాన్ని రాశారు. అందులో కరోనా గురించి కొన్ని అంచనాలను రాశారు. "ఒక తెలియని వైరస్ ఏప్రిల్ 2020 లో వస్తుంది. అది ఏప్రిల్ లో గరిష్ట స్థాయికి చేరుకుని ఆ తర్వాత అదృశ్యమవుతుంది. ఆ తర్వాత 10 సంవత్సరాలకు 2030 లో వైరస్ మళ్ళీ గరిష్ట స్థాయికి చేరుకొని దాని ఉగ్రరూపం చూపిస్తుందని పేర్కొన్నారు. వైరస్ చాలా తీవ్రమైనది. ఇందులో ఎక్కువ మంది చనిపోతారు. ఇది మరోసారి ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలను దెబ్బతీస్తుందని ప్రస్తావించారు. 2030కి ఇంకా 4 సంవత్సరాలు దూరంలో ఉన్నందున, వైరస్ ప్రభావం పెరుగుతోందని కూడా ఆయన ఎత్తి చూపారుఅంతకుముందు, బాబా వంగా సునామీ గురించి హెచ్చరించారు. 2025 జూలైలో జపాన్, ఫిలిప్పీన్స్‌లను పెను సునామీ తాకుతుందని అంచనా వేశారు. ఇది 2011 విపత్తు కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని బాబా వంగా అంచనా వేశారు. జపాన్, తైవాన్, ఇండోనేషియా, ఉత్తర మరియానా దీవులు సముద్ర అల్లకల్లోలానికి,





భూకంపాలకు గురవుతాయని ఆయన అంచనా వేశారు.

వెయ్యి దాటిన కరోనా కేసులు

భారతదేశంలో ప్రస్తుతం 1009 మందికి కరోనా వైరస్ సోకింది. వీరిలో కేరళ, మహారాష్ట్రలలోనే 430 మందికి వైరస్ సోకింది. ఆ తరువాత తమిళనాడులో 69 మంది, కర్ణాటకలో 47 మంది, గుజరాత్‌లో 83 మంది, రాజస్థాన్‌లో 13 మంది, పశ్చిమ బెంగాల్‌లో 12 మంది కరోనా వైరస్ బారిన పడ్డారు. ప్రస్తుత కరోనా వైరస్ వ్యాప్తి తీవ్రమైనది కాదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ డైరెక్టర్ చెప్పడం గమనార్హం.

# అయోధ్యలో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ట ముహూర్తం ఫిక్స్..

# జూన్ 3 నుంచి 5 వరకు వివిధ కార్యక్రమాలు

అయోధ్యలో రామ మందిర నిర్మాణం పనులు తుది దశకు చేరుకుంటున్నాయి. రామాలయంలో రామ దర్బార్ సహా 8 ఆలయాలను జూన్ నెలలో పవిత్రీకరణ చేయనున్నారు. జూన్ 5న, గంగా దసరా రోజున ఈ ఆచారం అభిజిత్ ముహూర్తంలో ఉదయం 11:25 నుంచి 11:40 వరకు నిర్వహించనున్నారు. ఈ కర్మకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కలశ యాత్ర, యాగం, వైదిక ఆచారాలతో ఈ వేడుక పూర్తవుతుంది. ఈ పవిత్రీకరణ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి సాధువులు, మహాత్ములు పాల్గొంటారు.%త్రేతా యుగంలో రామ దర్బారకి సంబందించిన ఊహ ఇప్పటికే ప్రజల మనస్సులలో ఉంది. ఈ ఊహ నిజమై త్వరలో అయోధ్యలో స్పష్టమైన రూపాన్ని సంతరించుకోబోతోంది. గంగా దసరా శుభ సందర్భంగా, రామాలయంలో ఘనంగా రామ దర్బార్ ప్రతిష్టించనున్నారు. దీనితో పాటు రామాలయ ప్రాంగణంలో మరో ఏడు దేవాలయాల పవిత్రీకరణ కూడా జరుగుతుంది. దీని కోసం జూన్ 5న అభిజిత్ ముహూర్తంలో అంటే గంగా దసరా రోజున ఉదయం 11.25 నుంచి 11.40 వరకు ప్రత్యేక శుభ సమయాన్ని నిర్ణయించారు. ద్వాపర యుగం ఈ తిథి, సమయంలో ప్రారంభమైందని నమ్ముతారు.ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. శ్రీరాముడు,సీతాదేవి. రామయ్య సోదరుడు లక్ష్మణుడు, హనుమంతుడు రామాలయం మొదటి అంతస్తులో ఉన్న గొప్ప రామ దర్బార్‌లో ఆశీనులై భక్తులకు కనువిందు చేయనున్నారు. ఆలయ ప్రాంగణం లోపల నిర్మించిన ఇతర దేవాలయాలలో కూడా దేవతల విగ్రహాలను ప్రతిష్టించనున్నారు. జూన్ 5న గంగా దసరా సందర్భంగా వీటన్నింటికి ప్రతిష్ట చేస్తారు. దీనికి అవసరమైన అన్ని సన్నాహాలు జూన్ 2 నుంచి ప్రారంభమవుతాయి.ముందుగా కలశ యాత్రను చేపట్టనున్నారు. తరువాత జూన్ 3న యాగ మండపానికి పూజ, అగ్నిదేవుని ప్రతిష్టాపన జరుగుతాయి. ఇలా జూన్ 3 నుంచి జూన్ 5 వరకు ప్రాణ ప్రతిష్ఠకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. యాగ మండప నిర్మాణ పనులు కూడా జూన్ 1 నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయనున్నామని ట్రస్ట్ అధికారులు చెప్పారు. కాశీ పీఠాధీశ్వర్ శంకరాచార్య స్వామి అవధేశానంద గిరి, ఆచార్య విద్యా రామానుజాచార్య స్వామి, సౌభాగ్య నారాయణాచార్య స్వామితో పాటు దేశంలోని ప్రముఖ సాధువులు, మహాత్ములు, దక్షిణ భారతదేశంలోని వేద ఆచార్యులు, పీఠాధీశ్వరులు ఈ క్రతువులో పాల్గొంటారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఇప్పటికే ఆహ్వానం పంపించిన ట్రస్ట్



అదేవిధంగా పండిట్ ఇంద్రేష్ మిశ్రా , ఆచార్య ప్రవీణ్ శర్మలను కూడా ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి వివిధ సంప్రదాయాలకు చెందిన సాధువులు, మత పెద్దలతో పాటు ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, రామమందిర్ ట్రస్ట్ అధికారులకు ఆహ్వానాలను పంపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే పోషకుల జాబితాను సిద్ధం చేశామని.. వారిని ఒక్కొక్కరిగా ఆహ్వానిస్తున్నామని ఆలయ నిర్వహణ వర్గాలు తెలిపాయి. దీని బాధ్యత ఇంద్రదేవ్ మిశ్రా, ఆచార్య ప్రవీణ్ శర్మలకు అప్పగించినట్లు తెలియజేశారు. దీనితో పాటు ఆచారాలను నిర్వహించే ఆచార్యుల జాబితాను కూడా సిద్ధం చేసినట్లు వెల్లడించారు.

# 127 మంది జవాన్లను చంపి

# ఆయుధాలు లూటీ.. ఎలా స్వాధీనం చేసుకున్నారంటే..!

గతంలో జరిగిన మూడు మావోయిస్టు దాడుల్లో సిపిఐ(మావోయిస్టు) కేంద్ర కార్యదర్శి బసవరాజు ప్రత్యక్షంగా పాత్ర వహించినట్టు తాజా ఆధారాలు వెలుగు చూశాయి. వీటిలో అత్యంత ఘోరమైన దాడులు 2010లో దంతేవాడా-గవాడి, నారాయణపూర్ జిల్లాలో జరిగాయి. 2021లో బుర్కపాల్‌లో జరిగిన మరో దాడి ఈ నేపథ్యంలో గుర్తించారు.%గతంలో జరిగిన మూడు మావోయిస్టు దాడుల్లో సిపిఐ(మావోయిస్టు) కేంద్ర కార్యదర్శి బసవరాజు ప్రత్యక్షంగా పాత్ర వహించినట్టు తాజా ఆధారాలు వెలుగు చూశాయి. వీటిలో అత్యంత ఘోరమైన దాడులు 2010లో దంతేవాడా-గవాడి, నారాయణపూర్ జిల్లాలో జరిగాయి. 2021లో బుర్కపాల్‌లో జరిగిన మరో దాడి ఈ నేపథ్యంలో గుర్తించారు. ఈ మూడు దాడుల్లో కలిపి మొత్తం 127 మంది %జవాన్‌% సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.చత్తీస్‌గఢ్‌లో జరిపిన సోదాల్లో కీలక ఆధారాలు లభ్యం అయ్యాయి.2025 మే 21న నారాయణపూర్ జిల్లా బోటర్ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల తర్వాత, చత్తీస్‌గఢ్ భద్రతా దళాలు జరిపిన గాలింపు చర్యలలో కీలక ఆధారాలు లభించాయి. బుర్కపాల్, దంతేవాడా, నారాయణపూర్ వంటి మూడు ప్రధాన ఘటనల ప్రాంతాల నుంచి మావోయిస్టులు భద్రతా బలగాల నుంచి లూటీ చేసిన ఆయుధాలు బయటపడ్డాయి. ఏప్రిల్ 2010లో దంతేవాడా జిల్లాలో జరిగిన దాడిలో 75



మంది %జవాన్‌% సిబ్బందిపై దాడి చేసి వారిని హతమార్చారు. ఈ దాడిలో బస్సు నడుపుతున్న డ్రైవర్ కూడా చనిపోయాడు. ఈ దాడిని బసవరాజు స్వయంగా ప్రణాళిక వేసినట్టు స్పష్టమైన ఆధారాలు లభించాయి. ఈయన అప్పట్లో సిపిఐ(మావోయిస్టు) సెంట్రల్ మిలిటరీ కమిషన్ (%జవీజ%)కు చీఫ్‌గా ఉన్నాడు. మావోయిస్టులలో అత్యున్నత స్థాయిలో ఉన్న ఈ కమిషన్, దేశవ్యాప్తంగా మిలిటరీ కార్యకలాపాలను పర్యవేక్షించేది.2021 మే 21న కుదుర్ ప్రాంతంలోని నక్సల్ రహదారిపై జరిగిన దాడిలో మావోయిస్టులు 25 మంది %జవాన్‌% సిబ్బందిని హతమార్చారు. సుమారు 300 మంది మావోయిస్టులు 99 మంది %జవాన్‌% జవాన్లపై సంచలనాత్మక దాడి జరిపారు. ఇది కూడా బసవరాజు పర్యవేక్షణలో జరిగింది. బుర్కపాల్‌లో జరిగిన 2017 దాడిలో కూడా నక్సల్స్ బహుళ మందుపోటు సామగ్రి, మాడ్యులర్ రైఫిల్స్, వాణిజ్య బాంబులు, వివిధ రకాల ఆయుధాలను ఉపయోగించారు. బస్తర్ పోలీసులు తాజాగా బోటర్ ప్రాంతంలో లభించిన ఆయుధాలను విశ్లేషించగా, రెండు వైర్‌లెస్ సెట్లు, డజనికి పైగా దేశీ తుపాకులు, 300కి పైగా మందుగుండ్లు, 250కు పైగా బుల్లెట్లు ఉన్నాయి. వీటి ఆధారంగా మునుపటి దాడుల సమాంతరతలు నిర్ధారణకు వచ్చాయి.

## ఎడిటోరియల్

# ఒత్తిడే 'కోటా' విద్యార్థుల ఉసురు తీస్తోంది

భారతదేశ 'కోచింగ్ రాజధాని'గా పేరొందిన రాజస్థాన్‌లోని కోట నగరం ఐఐటి, ఎయిమ్స్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం లక్షలాది మంది యువత కలలకు వేదికగా నిలుస్తోంది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుండి విద్యార్థులు ఇక్కడి కోచింగ్ సెంటర్లలో చేరి, తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆశిస్తారు. అయితే, ఈ ఆశాజనక చిత్రానికి ఒక చీకటి కోణం ఉంది. ఇక్కడ విద్యార్థుల ఆత్మహత్యలు నిరంతరం పెరుగుతున్నాయి. 2023లో 26 విద్యార్థి ఆత్మహత్యలు, 2025లో ఇప్పటికే 14 ఆత్మహత్యలు నమోదు కావడం ఈ విషాదకర పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నది. ఈ ఆందోళనకర గణాంకాలు కేవలం సంఖ్యలు మాత్రమే కాకుండా, అనేక కుటుంబాల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయని గ్రహించడం అవసరం.ఈ పెరుగుతున్న ఆత్మహత్యల సంఖ్య భారత సుప్రీం కోర్టు నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. అత్యున్నత న్యాయస్థానం మే 23, 2025న రాజస్థాన్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తూ ఈ పిల్లలు ఎందుకు చనిపోతున్నారు? రాష్ట్రంగా మీరు ఏం చేస్తున్నారు? ఈ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు? కోటలో మాత్రమే ఎందుకు? మీరు దీని గురించి ఆలోచించలేదా? వంటి ప్రశ్నలు సంధించింది. ఈ ప్రశ్నలు కేవలం ప్రభుత్వానికే కాకుండా, మొత్తం సమాజానికి ఆలోచింపజేసేవి. అనేక చర్యలు ప్రకటించినప్పటికీ విద్యార్థుల మరణాలు అంగీకరించలేని స్థాయిలో కొనసాగుతుండటం సుప్రీం కోర్టు జోక్యానికి దారితీసింది. ఇది తీవ్రమైన విద్యా పోటీలో చిక్కుకున్న బలహీన యువతను రక్షించడంలో వ్యవస్థాగత వైఫల్యాన్ని స్పష్టం చేస్తుంది. ఉపరితల పరిష్కారాలకు మించి పటిష్టమైన, సమర్థవంతమైన పరిష్కారాలు అవసరమని సుప్రీంకోర్టు వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.

కోటలో విద్యార్థులపై ఉన్న తీవ్ర ఒత్తిడి అనేక అంశాలతో కూడుకున్నది. రోజుకు 12- 18 గంటల తీవ్రమైన అధ్యయన షెడ్యూల్స్, వారపు పరీక్షలు, నిరంతర ర్యాంకింగ్, నిరంతర పోటీ వాతావరణం తీవ్ర ఆందోళనను సృష్టిస్తాయి. చాలా మంది విద్యార్థులు మధ్యతరగతి కుటుంబాల నుండి వస్తారు. వారు కోట కోచింగ్‌లో తమ జీవితకాల పొదుపును పెట్టుబడిగా పెడతారు. వారి పిల్లలు విజయం సాధించి ఆర్థిక త్యాగాన్ని సమర్థించుకోవాలని అపారమైన ఒత్తిడి ఉంటుంది. ఇంజనీరింగ్, మెడిసిన్ భారతదేశంలో ఏకైక విజయవంతమైన వృత్తిమార్గాలుగా పరిగణించబడతాయి. ఇది ఈ పరీక్షలకు ముడిపడి ఉన్న తీవ్రమైన సామాజిక ధ్రువీకరణకు దారితీస్తుంది. మొదటిసారి ఇంటికి దూరంగా, కుటుంబ మద్దతు వ్యవస్థలకు దూరంగా ఉండటం తీవ్రమైన ఒంటరితనం, ఇంటిపై బెంగకు దారితీస్తుంది.కోచింగ్ పరిశ్రమ లాభాల ఆధారిత నమూనా తరచుగా ఫలితాల కోసం విద్యార్థుల శ్రేయస్సును విస్మరిస్తుంది. ఈ పరీక్షలలో వైఫల్యం జీవితంలో వైఫల్యానికి సమానమనే నమ్మకం నిరాశ, నిస్సహాయ భావాలకు దారితీస్తుంది. నిరంతర మూల్యాంకనాలు, ర్యాంకుల బహిరంగ ప్రదర్శనలు ప్రమాణాలను అందుకోలేకపోతామనే భయాన్ని పెంచుతాయి. కుటుంబ మద్దతు లేకపోవడం, అర్థవంతమైన సంబంధాలను ఏర్పరచుకోవడంలో ఇబ్బంది, గంటల తరబడి ఒంటరిగా చదువుకోవడం వల్ల ఏకాంతం, ఒంటరితనం పెరుగుతాయి. మానసిక ఆరోగ్య సమస్యలకు సహాయం కోరడానికి సామాజిక కళంకం, తల్లిదండ్రుల అపార్థం కారణంగా సంకోచం ఉంటుంది. కఠినమైన షెడ్యూల్‌లు విశ్రాంతి, వినోదం, భావోద్వేగ ప్రక్రియకు చాలా తక్కువ సమయాన్ని ఇవ్వడం వల్ల బర్న్ అవుట్, అలసట కలుగుతాయి. విద్యార్థులు తరచుగా భావోద్వేగ స్థితిస్థాపకత, ఒత్తిడి నిర్వహణ నైపుణ్యాలతో సిద్ధంగా ఉండరు.

ఇటీవలి ఆదేశాలు ఉన్నప్పటికీ, అర్హత కలిగిన కౌన్సెలర్లు, చికిత్సకుల లభ్యత, ప్రాప్యత సరిపోదు. కోచింగ్ పరిశ్రమ లాభాల- ఆధారిత స్వభావం కొన్నిసార్లు ఫలితాల కోసం విద్యార్థుల శ్రేయస్సును విస్మరిస్తుంది.సంక్షోభానికి ప్రతిస్పందనగా రాజస్థాన్ ప్రభుత్వం, కోచింగ్ సంస్థలు వివిధ చర్యలను అమలు చేశాయి. కోచింగ్ కేంద్రాలకు కొత్త మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. వీటిలో తప్పనిసరి వారపు సెలవులు, పరీక్షల సమయ నియంత్రణ, పనితీరు ఆధారంగా విద్యార్థులను విభజించకపోవడం, తప్పనిసరి మానసిక కౌన్సెలింగ్, 120 రోజులలోపు సులభంగా నిష్క్రమించే రీఫండ్ విధానాలు ఉన్నాయి. మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి కోచింగ్ కేంద్రాలలో వృత్తిపరమైన మానసిక వైద్యులు, కౌన్సెలర్లను తప్పనిసరిగా నియమిస్తున్నారు. ప్రమాదంలో ఉన్న విద్యార్థులను గుర్తించడానికి సిబ్బందికి గేట్‌కీపర్ శిక్షణ నిర్వహిస్తున్నారు. హాస్టళ్లకు ఆత్మహత్య- నిరోధక సదుపాయాలు కల్పిస్తున్నారు.ఇందులో సీలింగ్ ఫ్యాన్‌లకు స్ప్రింగ్-లోడెడ్ పరికరాలు, బాల్కనీలలో, లాబీలలో ఆత్మహత్య ప్రయత్నాలను భౌతికంగా నిరోధించడానికి వలలను అమర్చడం వంటివి ఉన్నాయి. పర్యవేక్షణలో భాగంగా హాస్టల్ వార్డెన్ల ద్వారా విద్యార్థులను తనిఖీ చేయడానికి 'దర్వాజే పే దస్తక్' వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. మహిళా విద్యార్థుల భద్రత కోసం పోలీసుల 'కాలికా స్క్వాడ్' కూడా పనిచేస్తుంది. ప్రభుత్వ చట్టం పరంగా రాజస్థాన్ కోచింగ్ సెంటర్ల (నియంత్రణ) బిల్లు 2025 ఈ రంగాన్ని నియంత్రించడం, వాణిజ్యీకరణను అరికట్టడం, నమోదును తప్పనిసరి చేయడం, నిబంధనలను పాటించని వారికి జరిమానాలు విధించడం లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లా యంత్రాంగం ద్వారా 'కలెక్టర్‌తో డిన్నర్', 'సంవాద్' వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# 'సిందూర్' చైనా ప్రాబల్యాన్ని పెంచుతుందా?




పహల్గాం ఉగ్రదాడి పట్ల దేశమంతా పెల్లుబికిన ఆగ్రవేశాలకు సమాధానంగా భారత్ సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పాకిస్తాన్ కుతంత్రాలకు ఓ నిర్ణయాత్మక సమాధానంగా నిలుస్తుంది. భారత సేనలు పాకిస్తాన్, ఆక్రమిత పాక్ భూభాగాలలోకి చొచ్చుకొనిపోయి తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై దాడి జరపడం, ముఖ్యంగా కరడుగట్టిన ఉగ్రవాద సంస్థలుగా పేరొందిన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ ప్రధాన కార్యస్థానాలను ధ్వంసం చేయడాన్ని ఉగ్రవాదం పట్ల విసుగు చెందుతున్న మొత్తం ప్రపంచం హర్షించింది. అయితే, అర్ధాంతరంగా కాల్పుల విరమణ జరగడం, ఇటు భారత్‌లో, అటు పాకిస్తాన్‌లో అధికార పార్టీలు తమ రాజకీయ ప్రాబల్యాన్ని సుస్థిరం చేసుకొనే పనిలో పడిపోవడంతో అసలేమీ జరిగిందనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత సేనలు ఓ అంశాన్ని స్పష్టం చేశాయి.తాము కేవలం ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా మాత్రమే దాడులు జరిపామని, పాకిస్తాన్‌కు చెందిన సైనిక స్థావరాలపై గాని, సాధారణ పౌరులపై గాని ఎటువంటి దాడి జరపలేదని తేల్చిచెప్పాయి. అంటే పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని కట్టడి చేయడమే ఈ సైనిక చర్య ప్రధాన ఉద్దేశం అని స్పష్టం అవుతుంది. గతంలో 2016లో, 2019లో సైతం అటువంటి ఉద్దేశంతోనే భారత సేనలు మెరుపుదాడులు జరిపాయి. ఇటువంటి దాడులు ఏమేరకు ఉగ్రవాదాన్ని కట్టడిచేసేందుకు దోహదపడుతున్నాయి? అనే ప్రశ్న సహజంగానే ఉదయిస్తుంది. గతంలో జరిగిన మెరుపుదాడులు ఉగ్రవాదులను కట్టడి చేయడంలో ఎటువంటి ప్రభావం చూపలేకపోయాయి. పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ వంటివి పైకి కనిపించేవి మాత్రమే. అసలు సూత్రధారులు, వారిని నడిపిస్తున్నది, వారికి అవసరమైన వనరులు సమకూరుస్తున్నది పాకిస్తాన్ సైన్యం అనేది బహిరంగ రహస్యమే.పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యం తమ సొంత ప్రయోజనాల కోసం ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న విషయాన్ని అక్కడి ప్రజలు అర్థం చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్‌లోని ఓ బహిరంగ సభలో మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాదంపై భారత్ నిబద్ధతను వెల్లడిస్తూ ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ప్రధాని మోడీ మూడు అంశాలను ప్రస్తావించారు. ఉగ్రదాడులపై నిర్ణయాత్మకంగా తిరగబడటం, పాకిస్తాన్ అణు బెదిరింపులను లెక్కచేయకపోవడం, ఉగ్రదాడులను ప్రభుత్వదాడులుగా పరిగణించడం అని తమ ప్రభుత్వ సరికొత్త విధానంగా చెప్పుకొచ్చారు. అదే నిజమైతే, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసినా అక్కడి ప్రభుత్వ విధానంలో చెప్పుకోదగిన మార్పు కనిపించకుండా కాల్పుల విరమణకు ఏవిధంగా ఒప్పుకున్నారు? అనే ప్రశ్న తలెత్తుతుంది. పాకిస్తాన్ డిజిఎంఒ ఫోన్ చేసి, ఇక ఉగ్రవాదాన్ని ప్రోత్సహించబోమని చెప్పారని అంటున్నారు. డిజిఎంఒ స్థాయి అధికారికి ఉగ్రవాదం విషయంలో ప్రభుత్వ విధానం వ్యక్తం చేసే హోదా, అధికారం ఉంటుందా? ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన కారణంగా ఉగ్రవాదం కట్టడి అవుతుందని భావించలేం.

ఎందుకంటే, పహల్గాం ఉగ్రదాడి జరిగినప్పటి నుండి భారత్ సేనలు దాడి చేయవచ్చనే సంకేతాలు వెలువడుతూ ఉండడంతో ముందుగానే ఉగ్రవాదులను ఇతర ప్రాంతాలకు తరలించినట్లు తెలుస్తోంది. భవిష్యత్‌లో కూడా ఈ విధమైన దాడులు చేస్తామని భారత్ స్పష్టం చేయడంతో ఆయా ప్రాంతాలను మతపరమైన కార్యకలాపాలకు ఉపయోగిస్తూ, భూగర్భంలో భారత్ దాడుల నుండి రక్షణ పొందే విధంగా సరికొత్త స్థావరాలను పాకిస్థాన్ సైన్యం సహకారంతో ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది.

పైగా ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్తాన్ సైనిక అధికారులు, ప్రభుత్వ అధికారులు బహిరంగంగా హాజరవుతున్న చిత్రాలు మీడియాలో వచ్చాయి. అంటే ఉగ్రవాదులకు మద్దతుగా పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యం ఇంకా కొనసాగుతున్నట్లు స్పష్టం అవుతుంది. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకారంగా పాకిస్తాన్ సైన్యం భారతీయ సైనిక స్థావరాలపై దాడులకు విఫల ప్రయత్నం చేసింది. ఆ దాడులను భారతీయ సైన్యం దీటుగా ఎదుర్కొంది.

ఈ సందర్భంగా అంతర్జాతీయంగా భారతీయ సేనలు ప్రశంసలు పొందుతున్నాయి. ఈ దాడులలో ఎంతమంది ఉగ్రవాదులు చనిపోయారు? రెండు దేశాలు సైనికులపరంగా, పౌరుల పరంగా, ఆయుధాలపరంగా ఏ మేరకు నష్టపోయాయి? అనే గణాంకాలు ఈ సందర్భంగా అప్రస్తుతం. ప్రధాన ప్రశ్న ఈ యుద్ధవాతావరణం ప్రభావం రెండు దేశాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది అనడంలో సందేహం లేదు. పాకిస్తాన్ దీర్ఘకాలంలో పతనం అంచుకు చేరుకొనే అవకాశం ఉండగా, భారత్ అభివృద్ధి యాత్రకు తీవ్ర ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉంది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఆత్మరక్షణలో పడటమే కాకుండా, సొంత ప్రజలనుండి నిరసనలు ఎదుర్కొంటున్న తమ సైన్యాధిపతి అసిమ్ మునీర్‌కు ఫీల్డ్ మార్షల్ హోదా కల్పించడం ద్వారా అక్కడి పౌరప్రభుత్వం సైన్యం చేతిలో కీలుబొమ్మగా మారామనే సంకేతం ఇచ్చింది.పాకిస్తాన్‌లో పౌరప్రభుత్వాలు తరచుగా భారత్‌తో మంచి సంబంధాల కోసం కృషి చేస్తున్నా తమ ఆధిపత్యం కోసం సైన్యమే భారత్‌ను ఓ శత్రుదేశంగా చూపిస్తూ ఘర్షణలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నది. భారత్‌తో మిత్రత్వం కోసం ప్రయాణించిన పాకిస్తాన్ నేతలు అందరూ అధికారం కోల్పోవడమో, హత్యలకు గురికావాల్సి రావడమో జరుగుతూవస్తోంది. మరోవంక, ఇదే సమయంలో భారత్ జపాన్‌ను త్రోసి వేసి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందుతున్నట్లు నీతిఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రకటించిన విషయం ఘర్షణల వాతావరణంలో దేశప్రజల దృష్టిలో అంతగా పడినట్లు లేదు. పైగా, మరో రెండు, మూడేళ్ళలో మూడో స్థానంలోకి రాగలమని కూడా చెప్పారు. అంటే, ఆర్థికంగా భారత్ అగ్రగామిగా ముందడుగు వేస్తున్న తరుణంలో సరిహద్దుల్లో ఈ విధమైన ఘర్షణలు చెలరేగడం ప్రతికూల అంశమే కాగలదు. తిరిగి వెంటనే భారత్ పాకిస్థాన్ మరోసారి యుద్ధానికి దిగే పరిస్థితులు రాకపోయినా యుద్ధ వాతావరణం కొనసాగే అవకాశం ఉంది. ఉద్రిక్తలు కొనసాగే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితులలో సరిహద్దుల్లో మన సైన్యాన్ని మోహరిస్తూ అప్రమత్తంగా ఉండాల్సి వస్తుంది.

# మళ్లీ కరోనా కలకలం



మరోసారి కరోనా మహమ్మారి కలకలం సృష్టిస్తోంది. దేశంలో అంతకంతకూ పెరుగుతున్న కేసుల సంఖ్య సహజంగానే అందరిలోనూ ఆందోళన కలిగిస్తోంది. ఐదేళ్ల కిందట విశ్వమంతటా విస్తరించి, లక్షలాది ప్రాణాలను కబళించిన ఈ పెనువ్యాధి పేరు వింటే ఇప్పటికీ వెన్నులో వణుకు పుడుతుంది. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్-19 వైరస్‌కు బలైన వారి సంఖ్య 70 లక్షల పైచిలుకే. అంతటి ప్రాణాంతక వ్యాధి కోరలు సాచి వస్తోందంటే ఎవరికి మాత్రం భయం కలగదు? సింగపూర్, హాంకాంగ్ దేశాలలో మొదలైన ఈ వైరస్ వ్యాప్తి రెండు వారాలు గడిచేసరికి ఇండియా గడప దాటి లోపలకు ప్రవేశించింది. ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాలలో పదుల సంఖ్యలో ఈ వైరస్ బారినపడినట్లు వార్తలు వినవస్తున్నాయి.

ఒక్క కేరళలోనే 430 కేసులు బయటపడినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో ఒక వైద్యుడికే కరోనా సోకినట్లు వచ్చిన వార్తలు కలవరం కలిగిస్తున్నాయి. ఇప్పటివరకూ వెయ్యికి పైగానే కేసులు వెలుగు చూసినట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ లెక్కగట్టింది. గతంలో మారణహోమం సృష్టించిన ఒమిక్రాన్ వైరస్సే ఇప్పుడూ వ్యాపిస్తున్నా, దాని ఉప వేరియంట్లే ప్రధానంగా వ్యాప్తిలో ఉన్నాయని, వాటివల్ల ప్రమాద తీవ్రత అంతగా ఉండదనీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ స్వయంగా పేర్కొనడం ఉపశమనం కలిగించే విషయం. ఒకప్పుడు రెండు రోజుల్లోనే వైరస్‌ల సంఖ్య రెట్టింపు అయ్యేవి.కాగా ప్రస్తుతం వాటి వ్యాప్తిలోనూ, సంఖ్యలోనూ వేగం కనిపించడం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎల్ఎఫ్ 7, ఎన్ బి 1.8.1 అనే కొత్త వేరియంట్లు ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్నట్లు ఇండియన్ జెనోమ్ కన్సార్షియం గుర్తించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ సైతం ఇప్పటివరకూ ఎలాంటి మార్గదర్శకాలూ విడుదల చేయకపోవడాన్ని బట్టి చూస్తే ఇప్పటి వైరస్ ప్రభావం అంతంత మాత్రమేనని స్పష్టమవుతోంది. వాతావరణ పరిస్థితులు, సామూహికంగా మసలడం, ప్రయాణాలు పెరగడం వంటివి కేసుల పెరుగుదలకు కారణం కావచ్చునేది వైద్యనిపుణుల అనుమానం.

గతంలో కోవిడ్ ప్రబలినప్పుడు అంతా అయోమయ వాతావరణం నెలకొని ఉండేది. ఏ జబ్బో, ఎలా సోకిందో అర్థం కావడానికి చాలా రోజులు పట్టింది.కరోనా వైరస్‌ను గుర్తించేలోగానే ఒకరినుంచి ఒకరికి పాకి, ప్రపంచమంతటా విస్తరించి మానవాళిని చుట్టుముట్టి ప్రాణాలు బలితీసుకుంది.అకస్మాత్తుగా ఊడిపడిన ఈ వైరస్ భరతం పట్టే విధంగా వ్యాక్సిన్ రూపొందించేందుకూ చాలా రోజులే పట్టింది. కరోనా నేర్పిన గుణపాఠాలతో ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైద్య పరిశోధనా సంస్థలు సైతం చెట్టుకొకటి, పుట్టకొకటిగా పుట్టుకొస్తున్న ప్రాణాంతక వైరస్‌లపై అనుక్షణం ఒక కన్నువేసి ఉంచుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వ్యాపిస్తున్న కరోనా వైరస్ వల్ల అంతగా ప్రమాదం లేదంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు కేంద్ర ఆరోగ్య వైద్యశాఖ ఇస్తున్న భరోసాను విశ్వసించవచ్చు.అలాగే, ప్రస్తుతం కరోనా బారినపడినవారు రుచి, వాసన కోల్పోకపోవడం ఊరట కలిగించే విషయం. అలాగని ప్రాథమిక జాగ్రత్తలు పాటించకపోవడం ప్రాణాంతకంగా పరిణమించవచ్చు. వ్యక్తిగత శుభ్రత పాటించడం, ఒకరినుంచి ఒకరు కనీసం ఐదారు అడుగుల దూరం మసలడం, మాస్కు ధరించడం, వీలైనంత వరకూ సామూహిక ప్రయాణాలకు స్వస్తి చెప్పడం వంటి స్వీయ జాగ్రత్తలు పాటించడం అత్యవసరం. దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారికి, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికీ ఈ వైరస్ సోకే ప్రమాదం ఉందంటూ వైద్య నిపుణులు చేస్తున్న హెచ్చరికలు గమనార్హం. గొంతు నొప్పి, దగ్గు, అలసట, జ్వరం వంటి కరోనా ప్రాథమిక లక్షణాలు ఉన్నట్లు గమనిస్తే, వెంటనే వైద్యుల్ని సంప్రదించడం ఉత్తమం. నిర్లక్ష్యం చేస్తే పక్కనున్నవారికి కూడా వైరస్ సోకే ప్రమాదం ఉందన్న సంగతి విస్మరించరాదు.మరోవైపు ప్రభుత్వాలు సైతం కరోనా వైరస్ నివారణకు వినియోగించే మందులతో ఆస్పత్రులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిపుష్టం చేయాలి. కీడెంచి మేలెంచమన్నట్లు ప్రస్తుతానికి బూస్టర్ డోస్‌లు అవసరం లేదని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ చెబుతున్నా, పరిస్థితి చేయి దాటితే వినియోగించేందుకు టీకాలను సిద్ధంగా ఉంచడం మేలు. గతంలో టీకాలు తీసుకోనివారిని గుర్తించి వారికి తక్షణం టీకాలు ఇప్పించేందుకు కార్యాచరణ ఆరంభించాలి.